# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **దీ.18-02-2026 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 09-02-2026.

సెక్రటరీ i/c,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/496- దీ.10-12-2025 బుధవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/497- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/498- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స నందు గల 5 యం.జి.డి, 5 యం.జి.డి (New), 8 యం.జి.డి, 11 యం.జి.డి మరియు 16 యం.జి.డి ప్లాంట్స్, 10 యం.జి.డి ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 యం.యల్.డి ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదలలో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ మరియు సింగ్ నగర్, రామలింగేశ్వర నగర్ మరియు ఆటో నగర్ లలో గల 6 సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ (110 యం.యల్.డి) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతి నిత్యము అవసరమైయున్నది.

ప్రస్తుతం సంస్థ నుండి మిగిలిన 130.00 M.T టన్నుల (1000 కిలోల క్లోరిన్ సిలిండర్లు) సరఫరా చేయవలసియున్నది. సదరు సప్లై చేయవలసిన లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ఫిబ్రవరి-2026 వరకు సరిపోవుచున్నది. కావున తదుపరి కాలమునకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ నిర్వహణకు సుమారు 525 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ మరియు సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 525 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు చిన్న క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.89,79,000/- ను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పరిపాలన ఆమోదము కొరకు కాన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి. ఇ6-121016/2025)

4/499- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్–1 పరిధిలోని 46వ డివిజన్‌లో గల అడ్డ రోడ్‌ను నూతనంగా సి.సి. రోడ్‌గా అభివృద్ధి చేయుటతో పాటు సైడ్ డ్రెయిన్‌లు నిర్మించవలెనని గౌరవ మేయర్ గారు కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2025-26 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ. 84.56 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.84.56 లక్షల రూపాయలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | షేక్ ఫీర్ సాహెబ్ వీధి నుండి MR లక్ష్మణరావు వీధి వరకు సి.సి. రోడ్ గా ఆధునికరించుటకు.<br>రోడ్ పొడవు : 750.00 మీటర్లు<br>రోడ్ వెడల్పు : 4.5 మీటర్లు | 84.56 |
| | మొత్తము | 84.56 |

(Rc.E6-121177/2025)

5/500- ది.16-09-2023 నందు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ నందు జరిగిన సమావేశపు మినిట్స్ ద్వారా, రాష్ట్రం లోని 132 పట్టణ ప్రాంతాలు మరియు 56 గ్రామీణ ప్రాంతాలలోని 188 జంక్షన్లలో నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు టెండర్లను ఆహ్వానించ వలసినదిగా కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరడమైనది. వీటికి అగు ఖర్చును పట్టణ ప్రాంతాలలో సంబందిత పురపాలక / నగర పాలక సంస్థలు వాటి జనరల్ నిధుల నుండి భరించు విధముగాను, రూరల్ ప్రాంతాలలో రోడ్డు సేఫ్టీ నిధుల ద్వారా సంబంధిత పురపాలక / నగర పాలక సంస్థలకు రీయింబర్స్ చేయుటకు ప్రతిపాదనలు ఆమోదించడమైనది. వీటిలో విజయవాడ నగరములోని సర్కిల్-1, 2 & 3 అర్బన్ ఏరియాలలో 9 జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేని ప్రాంతములలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు, అటులనే, విజయవాడ రూరల్ ప్రాంతములో 6 జంక్షన్లలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు వున్నవి.

తదనుగుణముగా, కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు RFP పద్ధతిలో టెండర్లు పిలిచి, పై తెలిపిన పట్టణ ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో, రెండు సంవత్సరముల నిర్వాహణతో నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు, M/S. SPT నెట్-వర్క్స్ హైదరాబాద్ వారికి పనిని అప్పగిస్తూ Letter of Acceptance (LOA) ఇవ్వడమైనది. సదరు కాంట్రాక్ట్ ఏజెన్సీ వారిని సంబందిత కమీషనర్ల ద్వారా అగ్రిమెంట్ పూర్తి చేసుకొని పనులు చేపట్టవలసినదిగా కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సదరు LOA నందు ఆదేశించడ మైనది.

ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబందించి, విజయవాడ నగరములోని, సర్కిల్-1, 2 & 3 ఏరియాలలో మొత్తము 63 జంక్షన్లలో, 27 జంక్షన్లు నగర పాలక సంస్థచే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు CC కెమెరాలను ఏర్పాటు చేసి నిర్వాహణ చేయుట జరుగుచున్నది. మిగిలిన 36 జంక్షన్లలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు గాను 21 ట్రాఫిక్ సిగ్నల్స్ జంక్షన్లలో ఇది వరకే అగ్రిమెంట్ పూర్తి అయినది మరియు మిగిలిన 15 ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయుటకు మరియు 2 సంవత్సరాల పాటు నిర్వాహణ కొరకు చేయుటకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఆమోదము తెలిపిన అంచనాలు సర్కిల్ వారీగా ఈ క్రింది విధముగా ఉన్నవి.

| **క్రమ సంఖ్య** | **సర్కిల్** | **అర్బన్ / రూరల్** | **జంక్షన్ పేరు** | **మొత్తము** |
|---|---|---|---|---|
| 1 | సర్కిల్-1 | అర్బన్ | I టౌన్-ప్రకాశం బ్యారేజ్ | 17,31,000.00 |
| 2 | సర్కిల్-1 | అర్బన్ | I టౌన్--వినాయక టెంపుల్ జంక్షన్ | 17,31,000.00 |
| 3 | సర్కిల్-1 | అర్బన్ | కృష్ణ లంక సీతమ్మవారి పాదాలు జంక్షన్ | 17,31,000.00 |
| **సర్కిల్- 1 లో అర్బన్ ఏరియా లో జంక్షన్ లకు మొత్తము** | | | | **51,93,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | అర్బన్ / రూరల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|---|
| 4 | సర్కిల్-2 | అర్బన్ | A.S. నగర్- అయోధ్య నగర ఆర్చ్ | 5,77,000.00 |
| 5 | సర్కిల్-2 | అర్బన్ | S.N. పురం - సీతన్న పేట గేటు జంక్షన్ | 23,08,000.00 |
| **సర్కిల్- 2 లో అర్బన్ ఏరియా లో జంక్షన్ లకు మొత్తము** | | | | **28,85,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | అర్బన్ / రూరల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|---|
| 6 | సర్కిల్-2 | రూరల్ | A బ్లాక్ వాంబే కాలనీ (నున్న) | 5,77,000.00 |
| 7 | సర్కిల్-2 | రూరల్ | కోటకట్ట సెంటర్ (నున్న) | 11,54,000.00 |
| **సర్కిల్- 2 లో రూరల్ ఏరియా లో జంక్షన్ లకు మొత్తము** | | | | **17,31,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | అర్బన్ / రూరల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|---|
| 8 | సర్కిల్-3 | అర్బన్ | కృష్ణలంక చెన్నుపాటి జంక్షన్ | 23,08,000.00 |
| 9 | సర్కిల్-3 | అర్బన్ | పటమట-హై స్కూల్ రోడ్ జంక్షన్ | 17,31,000.00 |
| 10 | సర్కిల్-3 | అర్బన్ | పటమట-NTR సర్కిల్ జంక్షన్ | 23,08,000.00 |
| 11 | సర్కిల్-3 | అర్బన్ | పటమట- E.సేవ సెంటర్ జంక్షన్ | 17,31,000.00 |
| **సర్కిల్- 3 లో అర్బన్ ఏరియా లో జంక్షన్ లకు మొత్తము** | | | | **80,78,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | అర్బన్ / రూరల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|---|
| 12 | సర్కిల్-3 | రూరల్ | కంకిపాడు సెంటర్ | 23,08,000.00 |
| 13 | సర్కిల్-3 | రూరల్ | ఫోర్ రోడ్ జంక్షన్, హనుమాన్ జంక్షన్ | 23,08,000.00 |
| 14 | సర్కిల్-3 | రూరల్ | గాంధీ బొమ్మ సెంటర్ గన్నవరం | 17,31,000.00 |
| 15 | సర్కిల్-3 | రూరల్ | మంటాడ (పమిడిముక్కల) | 17,31,000.00 |
| **సర్కిల్- 3 లో రూరల్ ఏరియా లో జంక్షన్ లకు మొత్తము** | | | | **80,78,000.00** |

పై పట్టిక ప్రకారము.

a. సర్కిల్-1 లో అర్బన్ ఏరియా లో 3 జంక్షన్లు అగు మొత్తము - రూ.51,93,000.00

b. సర్కిల్-2 లో అర్బన్ ఏరియా లో 2 జంక్షన్లు అగు మొత్తము - రూ.17,31,000.00

C. సర్కిల్-2 లో రూరల్ ఏరియా లో 2 జంక్షన్లు అగు మొత్తము - రూ.28,85,000.00

d. సర్కిల్-3 లో అర్బన్ ఏరియా లో 4 జంక్షన్లు అగు మొత్తము - రూ.80,78,000.00

e. సర్కిల్-3 లో రూరల్ ఏరియా లో 4 జంక్షన్లు అగు మొత్తము - రూ.80,78,000.00

కమిషనర్ & డైరెక్టరీ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశముల ప్రకారము, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతితో పై తెలిపిన పనులకు ఆమోదం పొంది అగ్రిమెంట్లు పూర్తి చేయడమైనది.

కావున, పై తెలిపిన సర్కిల్-1, 2 & 3 నందు అర్బన్ ఏరియా లో 9 జంక్షన్లకు మరియు రూరల్ ఏరియా లో 6 జంక్షన్లకు నూతనముగా ట్రాఫిక్ సిగ్నలింగ్ పరికరాల సరఫరా, ఇన్స్టాలేషన్ మరియు 2 సంవత్సరాల నిర్వహణ కొరకు (a, b, c, d & e) పనులకు అవసరమగు **రూ.2,59,65,000/- (అక్షరాల రెండు కోట్ల యాభై తొమ్మిది లక్షల అరవై ఐదు వేలు మాత్రమే)** మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.E3-102091/2026)

6/501- కౌన్సిల్ ప్రతిపాదన నెం.51/475, తేది.25-03-2025.

శ్రీ వల్లూరి యన్.డి.యస్.సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిప్రాదన:

విజయవాడ నగరం ఎంతో అభివృద్ధి చెందుతున్న సందర్భముగా విజయవాడ రైల్వే జంక్షన్ లో రోజూ ఎంతో మంది మహిళలు ఒంటరిగా నగరం లోనికి వస్తున్నారు. దీనివలన వారికి ఎక్కడా కూడా మహిళా షెల్టర్ హోమ్స్ లేకపోవడం చాలా బాధాకరం. కావున మహిళలకు విజయవాడ నగరంలో ఒక మహిళా షెల్టర్ హోమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించారు. అందుపై గౌరవ కౌన్సిల్ వారు తీర్మానము నెం.CR.No.MC/2024-2025, తేది.25-03-2025 ద్వారా ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానము చేసినారు.

**ఆఫీసు వారి రిమార్కులు**

కావున పై అంశము పరిశీలించి ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో 4 వసతి గృహములు నిరాశ్రయులకు ఆశ్రయము కల్పించబడుచున్నది. ఇంకను పట్టణం లో ఉన్న నిరాశ్రయులకు ఆశ్రయము కల్పించబడుచున్నది. ఇంకనూ పట్టణంలో ఉన్న నిరాశ్రయులను సర్వే చేసి అదనంగా నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించుటకు గాను గౌరవ హై కోర్టు వారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో తాత్కాలికముగా 6 వసతి గృహములు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చియున్నారు. గౌరవ హై కోర్టు వారి ఆదేశాల ప్రకారం నిరాశ్రయులకు వసతి కల్పించుటకు అదనంగా 6 తాత్కాలిక వసతి గృహముల నిర్వహణ బాధ్యతలు నిర్వహించుటకు తేది.03-02-2026 పత్రికా ప్రకటన ద్వారా దరఖాస్తులు సేకరించి అనుభవం కలిగిన సంస్థలకు ఈ క్రింది తెలియపరచిన తాత్కాలిక వసతి గృహముల నిర్వహణ బాధ్యతలు ఏర్పాటు చేయడమైనది.

1) అయోధ్యానగర్, సామాజిక భవనము
2) సీతన్నపేట కమ్యూనిటీ హాలు (మహిళల కొరకు)
3) VM రంగా Mango మార్కెట్ కమ్యూనిటీ హాలు
4) జక్కంపూడి YSR కాలనీ కమ్యూనిటీ హాలు
5) వడ్డెర కాలనీ కమ్యూనిటీ హాలు (రాజీవ్ నగర్)
6) ఆంధ్రప్రభ కాలనీ కమ్యూనిటీ హాలు

కావున, విజయవాడ నగరంలో సీతన్నపేట కమ్యూనిటీ హాల్ ప్రత్యేకముగా మహిళా షెల్టర్ హోమ్ ను ఏర్పాటు చేయబడు దానిపై గౌరవ సభ్యులు శ్రీ వల్లూరి యన్.డి.యస్.సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారికి తెలియపరచుటకు గాను పై ఆఫీసు రిమార్కులను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.U4-121661/2020)

7/502- విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యోగులకు ఇండ్ల స్థలము లాబా పేక్ష లేని పద్ధతిలో ఇచ్చుటకు గాను రైతుల నుండి వ్యవసాయ భూమి కొనుగోలు చేసి 711 ప్లాట్లను 200 చదరపు మీటర్లు, 150 చదరపు మీటర్లు మరియు 100 చదరపు మీటర్లుగా విభజించి కౌన్సిల్ తీర్మానము నెం.313, తేది:16-02-1999 నందు సూచించిన ప్రకారము ఉద్యోగులకు ప్లాట్లను కేటాయించగా మిగిలిన 70 ప్లాట్లలో 37 ప్లాట్లను మౌలిక సదుపాయములు కల్పించు నిమిత్తము, ప్రజోపయోగమునకు ఉపయోగించుటకు, కౌన్సిల్ తీర్మానము నెం.56, తేది:27-04-2023 ద్వారా తీర్మానించియున్నారు.

తదుపరి, కౌన్సిల్ తీర్మానము నెం.424, తేది:31-10-2023 నందు సర్వీసులో ఉన్న అప్లికేషన్ సీనియారిటీ లిస్టును పరిగణనలోనికి తీసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు పెట్టవలయునని, ఉద్యోగస్తుల క్యాడర్ ను పరిగణనలోనికి తీసుకొని, ప్లాట్లను 100 చదరపు మీటర్లు, 150 చదరపు మీటర్లు, 200 చదరపు మీటర్లుగా విభజించుచూ ఒక చదరపు మీటరుకు రూ.271.50పైసలు లేక ఒక చదరపు గజమునకు రూ.227లుగా రేటు నిర్ణయించుచూ

తీర్మానము నెం. 313, తేది.16-02-1999 నందు నిర్ణయించబడిన రేటు ప్రకారము ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా తీర్మానం చేసియున్నారు. సదరు తీర్మానములను కమీషనరు & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి ఈ ఆఫీసు లేఖ నెం.Rc.G9-13312/1995, E.No.48561,ది.31-12-2024 ద్వారా పంపుతూ తదుపరి చర్యలు కొరకు తగు ఉత్తర్వులు కోరడమైనది.

తదుపరి ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంట్ డిపార్ట్ మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు సదరు గుణదల ప్లాట్ల యొక్క ప్రస్తుతపు ఒక చదరపు గజమునకు సబ్–రిజిస్ట్రార్ వారిచే నిర్ణయించిన రేటు తెలియజేయమనియు, కౌన్సిల్ తీర్మానము నెం.424, తేది:31-10-2023 నకలు పంపమనియు, ఈ గుణదల లే అవుట్ ప్లాట్లపై లోకాయుక్తలో కేసు పెండింగ్ లో ఉన్నదా అనియూ ఇతర అంశములపై వివరణ కోరియున్నారు. దానిపై ఒక చదరపు గజమునకు సబ్ – రిజిస్ట్రార్ వారిచే నిర్ణయించిన ప్రస్తుత రేటు రూ.20,000/- అనియూ, కౌన్సిల్ తీర్మానము నెం.424, తేది:31-10-2023 కాపీను జత పరచుచూ, గుణదల ప్లాట్లకు సంబంధించిన లోకాయుక్తలో కేసులు ఏమియూ పెండింగ్ లో లేవనియు మరియు ప్రభుత్వము వారు కోరిన ఇతర అంశములపై వివరణను పంపుచూ ది.12-11-2025 నాడు లేఖ నెం. ఆర్.సి. జి9-13312/1995, E.No.48561 ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంట్ డిపార్ట్ మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ గారికి లేఖ వ్రాయుట జరిగినది. ప్రభుత్వము వారి నుండి ఉత్తర్వులు వచ్చిన పిదప తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి. జి9-13312/1995, E.No.48561)

8/503- విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్లు 239 మందిని కౌన్సిల్ తీర్మానము నెం.MC/2025-2026/128, తేది.24.06.2025 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థ యందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS ద్వారా 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖలో పనులు (సదరు వర్కర్లు వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు తీయుట, 103 మరియు PGRS పిర్యాదులను పూర్తి చేయుట అవసరమైన చోట్ల చెట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను, గ్రీన్ బెల్టులను, సెంట్రల్ డివైడర్ అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు) చేయుటకు గాను 239 ఔట్సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్స్ సర్వీసెస్ (APCOS) నందు పొందు పరచి వారి నియమ నిబంధనలకు లోబడి ఉద్యానవన శాఖ నందలి పనులను నిర్వహించడం జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ, ఉద్యానవన శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.124, తేది.21.07.2025 ప్రకారము, ఒక వర్కరుకు ఒక నెలకు రూ.18,500/-లు చొప్పున వేతనములును మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI- 3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు ఉద్యానవన శాఖ నందు విధులను నిర్వహించుటకు, కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2026-2027 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.6.30 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్

గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.H1 – 127725/2015)

9/504- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 28వ డివిజన్ లో గల నర్రా వారి వీధి (రవీంద్ర భారతి స్కూల్ వద్ద నుంచి మారుతీ వ్యామశాల వరకు) మరియు స్వర హాస్పిటల్ రోడ్డు లోతట్టుగా ఉండుట చేత చిన్నపాటి వర్షం వచ్చిన నీరు రోడ్డు మీద నిలిచి ప్రయాణీకులకు మరియు స్థానికులకు చాలా ఇబ్బందికరంగా ఉండుట చేత మరియు రోడ్డు గుంతలు పడి పాడైపోయినందున నర్రా వారి వీధి (రవీంద్ర భారతి స్కూల్ వద్ద నుంచి మారుతీ వ్యాయామశాల వరకు) మరియు స్వర హాస్పిటల్ రోడ్డుకు CC రోడ్డు అప్ గ్రేడేషన్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం నర్రా వారి వీధి (రవీంద్ర భారతి స్కూల్ వద్ద నుంచి మారుతీ వ్యామశాల వరకు) మరియు స్వర హాస్పిటల్ రోడ్డుకు CC రోడ్డు అప్ గ్రేడేషన్ చేయుట కొరకు రూ.78.32 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs.) |
|---|---|---|
| 1 | Upgradation of damaged low-laying CC Roads to Narra Vari Street and Svarna Hospital in 28th Division in Works Division-II. | 78.32 |

పైన తెలుపబడిన పనిని అత్యవసరముగా చేపట్టవలసిన దృష్ట్యా గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి తీసుకుని VMC సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు చేసిన పనికి టెండర్లు పిలిచి పనులు జరుగుచున్నవి కావున సదరు పనిని చేపట్టుటకు టెండర్లు పిలిచినా విధానమును ర్యాటిఫై చేయుటకు ప్రస్తుత కౌన్సిల్ కి ప్రతిపాదించుటకు కోరడమైనది.
(Rc.E11-119277/2024)

10/505- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ విభాగముల నందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కౌన్సిల్ తీర్మానము నెం.45, తేది.30-10-2019 మరియు కౌన్సిల్ తీర్మానము నెం.30, తేది.22-06-2020 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము, విజయవాడ నగర పాలక సంస్థ యందు (APCOS) 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు కంప్యూటర్ కు సంబంధించి M.S.Office వర్క్ మరియు కంప్యూటర్ కు సంబంధించి ఇతర విధులు నిర్వహించుచున్నారు.

జి.ఓ.యం.యస్.నెం.124 ఫైనాన్సు (HR.I-Plg.&Policy) డిపార్టుమెంటు, తేది:21-07-2025 ప్రకారము గవర్నమెంట్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.21,500/-లు మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు రూ.24,500/-లు ది:21-07-2025 నుండి వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

ది:01-04-2025 నుండి ది:31-03-2026 వరకు 51 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల మరియు 2 మంది డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లకు వేతనములు చెల్లించుచూ కౌన్సిల్ తీర్మానము నెం. MC/2025-2026/605, తేది.25-03-2025 ప్రకారము ది.31-03-2026తో ముగియుచున్నది.

| Sl.No. | Designation | Remuneration (Monthly) | Total Gross Amount (12 Months) | Add Employees share for Add ESI @3.25% | Add Employees share for EPF @ 13% | Grand Total |
|---|---|---|---|---|---|---|
| 1 | Data Entry Operators (51) | 51 X 21,500/- | 1,31,58,000 | 4,27,635 | 17,10,540 | 1,52,96,175 |
| 2 | Data Processing Officers (2) | 2 X 24,500/- | 5,88,000 | 19,110 | 76,440 | 6,83,550 |
| | **TOTAL** | | | | | **1,59,79,725** |

కావున, ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ నిబంధనల ప్రకారము (APCOS) డేటా ఎంట్రీ ఆపరేటర్లు 51 మందిని మరియు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు 2 మందికి ది:01-04-2026 నుండి ది:31-03-2027 వరకు గల కాలమును కొనసాగించుటకును, అందులకు 2026-2027 ఆర్ధిక సంవత్సరమునకు అగు వ్యయము పైన తెలిపిన విధముగా రూ.**1,59,79,725**/-లకు పరిపాలన అనుమతి మంజూరు చేయుటకు, సదరు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి6-112947/2021 E.No.26954)

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు**:

11/506- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ పాఠశాల లందు అదనపు తరగతి గదులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తి నిర్మాణాలు జరగలేదు. దీనివలన విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలకు గురి అవుచున్నారు.

కావున నగరపాలక సంస్థ అన్ని పాఠశాల లందు అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/507- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో ఉద్యోగ సిబ్బంది తక్కువగా ఉండుట వలన ప్రతి కౌన్సిల్ సమావేశములో అదనపు సిబ్బందిని నియమించాలని వివిధ కార్పోరేటర్లు ప్రతిపాదనలు ప్రవేశపెట్టడం వలన నగరంలో 150 మంది కార్మికులను నియమించుటకు కౌన్సిల్ నందు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదిస్తూ ఇప్పటికీ అనేక తీర్మానాలు చేయడమైనది.

నగరపాలక సంస్థ కౌన్సిల్ చేసిన తీర్మానాలు అమలు జరుపుచూ నగరపాలక సంస్థ 150 మంది కార్మికులకు అత్యవసరముగా నియమించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

13/508- విజయవాడ నగర పరిధిలో వివిధ కుటుంబాల జనాభా సహజ లేక ప్రమాదకరంగా మరణించినటువంటి ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపిన “చంద్రన్న భీమా పథకం” ను పునఃప్రారంభించి అమలు జరుపుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

14/509- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లలో వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వివిధ సామాజిక సంక్షేమ పింఛన్లు పొందుటకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు సచివాలయాలు స్వీకరించి పింఛన్లు వెంటనే మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:**

15/510- 33వ డివిజన్ లో ఉన్న AKTP Municipal High School నగరంలో అతి పెద్ద మునిసిపల్ స్కూలు. 1600మంది విద్యార్థులతో చాలా చక్కగా రాష్ట్రం లోనే మంచి మార్కులు సాధిస్తోంది. అటువంటి స్కూల్ నందు విద్యార్థులకు కార్యక్రమములు నిర్వహించుకొనడానికి వేదిక లేదు. ఆ స్కూల్ నందు నిర్వహించుకునే ఏ కార్యక్రమాలు అయినా చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున, School నందు Dias (వేదిక) నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

16/511- 9వ డివిజన్ లో 1000 గ్యాలన్ల నీటి ట్యాంక్ ఉంది. అది 5 సంవత్సరాలుగా శిధిలావస్థకు చేరి వాడుకలో లేదు. మా డివిజన్ కి కేటాయించిన ట్యాంక్ వేరే చోట నిర్మాణం చేయటం జరిగింది. ఇప్పుడు ఉన్న ట్యాంక్ తొలగించి తిరిగి అదే స్థానంలో కొత్తవి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/512- 9వ డివిజన్ లో కమ్యూనిటీ హాల్ మరియు శానిటరీ కార్యాలయం లేవు. కమ్యూనిటీ హాల్ నిర్మించి అక్కడే ఒక పక్క శానిటరీ కార్యాలయం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

18/513- 9వ డివిజన్ లో అంగన్ వాడీ బడికి ఇప్పటివరకు సరైన చోటు లేదు. చిన్న అద్దె రేకుల గదిలో బడి ఉండటం వలన గర్భవతులు, పిల్లలు బడికి వచ్చినపుడు చాలా ఇబ్బంది పడుతున్నారు. అంగన్వాడీ బడి కోసం క్రొత్త బిల్డింగ్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు</u>:**

19/514- 2021 మార్చి 18వ తేది పాలకపక్షం ఏర్పడిన దగ్గర నుండి అధికార – విపక్ష సభ్యుల ప్రతిపాదనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని నగర అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

20/515- విజయవాడ నగర ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించి వారి ఆరోగ్యం కాపాడవలసినదిగా శుద్ధి చేసిన మంచినీటిని అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/516- విజయవాడ నగర ప్రజలను దోమల బారి నుండి కాపాడవలసినదిగా దోమల నివారణకు పూర్తి స్థాయిలో తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/517- నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వం నుండి సమకూరే ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని ఆ నిధుల క్రింద చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులు ప్రాజెక్టులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

23/518- 33వ డివిజన్ లో ఉన్న G.S.Raju రోడ్డు నందు క్రొత్తగా ఏర్పాటు అయిన A.S.Raju & Sistla Ramalinga Murthy పార్కు విశేష ఆదరణతో చుట్టుప్రక్కల మహిళలు, వృద్ధులు, పిల్లలు వచ్చి ఉపయోగించుకుంటున్నారు. ఆ పార్కులో Toilets మరియు Watchman రూములు లేవు. ఆ పార్కు నందు ఉన్న VMC షెడ్ నందు అనధికార వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. తక్షణమే ఆ ప్లాంటును తొలగించి దానిని Toilets మరియు Yoga Hall గా మార్చడం వలన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న Yoga చేయాడానికి ఉపయోగపడుతుంది. కావున VMC Shed, Yoga Hall, Toilets & Watchman Room గా మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/519- 33వ డివిజన్ లో చాలా రోడ్లు మరియు Paver Blocks కు గత కౌన్సిల్ నందు ఆమోదం పొందడం జరిగినది. కానీ ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభించలేదు. ద్రాక్షణ్యం వారి వీధి మరియు ఒగిరాల వారి వీధి రోడ్ల నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

25/520- ఎంతో ప్రతిష్టాత్మకమైన "Andhra Kesari Tanguturu Prakasam Municipal Corporation High School" (AKTP MCH School) 33వ డివిజన్ లోనే కాక నగరంలో మరియు రాష్ట్రంలో Top 10 Ranks ఎదో ఒక ర్యాంక్ సాధిస్తూ 550 నుంచి 600 మార్కుల లోపు అత్యధికంగా సాధించిన స్కూల్. మన VMC కే గర్వ కారణం ఈ స్కూల్. 1500 నుంచి 1600 వరకు విద్యార్థినీ, విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. అటువంటి స్కూల్ నందు PH Workers ను VMC Sanitary Department కు surrender చేయవలసినదిగా ఇంచార్జి కమీషనర్ గారి ద్వారా DEO గారికి ది.27-01-2026న పంపడం జరిగినది. ఇటువంటి అర్ధాంతర నిర్ణయం తీసుకోవడం వలన School పరిసరాలు అశుభ్రంగా ఉండి పిల్లలకు చాలా ఇబ్బంది మరియు అనారోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. VMC Schools నందు పని చేస్తున్న ఈ PH Workers అందరికీ Sanitary Department లో పని చేసే సామర్థ్యం లేదు. వారు ఆరోగ్యం సరిగా లేనివారు. వారిని తిరిగి Sanitation Department కి వేయడం వలన Ward లో చాలా ఇబ్బంది కలుగును. కావున School నందు పని చేస్తున్న PH Workers ను continue చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
*(ఇందుతోపాటు సంబంధిత లేఖలను జతపరచడమైనది.)*

26/521- 33వ డివిజన్ లోని AKTP మరియు ప్రశాంతి స్కూల్స్ నందు Non-Teaching 7 workers పని చేయుచున్నారు. కానీ, వారికి వేతనం 6,000 రూపాయలు ఇస్తున్నారు. ఇప్పటి కాలమాన పరిస్థితులలో వారికి బ్రతకటం చాలా కష్టంగా ఉంటున్నదని, దయచేసి వేతనం పెంచవలసినదిగా ప్రజాఫిర్యాదుల కమిటీ ఉద్దేశించి లేఖను ఇవ్వటం జరిగింది. కావున అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.
*(ఇందుతోపాటు వారి లేఖను జతపరచడమైనది.)*

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు</u>:**

27/522- విజయవాడ నగరంలో 19 రోడ్లు నిర్వహణ PPP (HAM) Model పద్ధతిలో చేపట్టాలని నగర కౌన్సిల్ నందు ప్రతిపాదన నెం.161, dt.08-10-2025న ప్రవేశపెట్టగా నగర కౌన్సిల్ తీర్మానం నెం.161 ప్రతిపాదన ప్రకారం నగర ప్రజలపై షుమారు 171.14 కోట్లు భారం పడుచున్నందున తిరస్కరించడమైనది అని తీర్మానము చేయబడినది. కానీ రాష్ట్ర ప్రభుత్వం MA&UD డిపార్టుమెంటు వారిచే జారీ చేసిన మెమో నెం.2932184/A2/UH/2025, తేది.13-12-2025 ప్రకారం 19 రోడ్లు 10 సంవత్సరాల కాలం సంవత్సరానికి 12 కోట్లు నిధులను వెచ్చించి PPP (HAM) Model విధానం లో రోడ్లు నిర్వహణ చేపట్టాలని ఉత్తర్వులు ద్వారా జారీ చేసిన మెమో ను విజయవాడ నగర కౌన్సిల్ నందు తిరస్కరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.
*(Note: మెమో నకలు జతపరచడమైనది.)*

28/523- విజయవాడ నగరంలో దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్, రసాయనిక పదార్థాలు స్ప్రే చేయుటకు, దోమల నిల్వ ప్రాంతాలను గుర్తించుటకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

29/524- డివిజన్ పరిధిలో 24వ సచివాలయం కొండ పైన ఉండుట వలన వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడుతున్నారు. కనుక, సదరు సచివాలయమును అంబేద్కర్ భవన్ నందు నిరుపయోగముగా ఉన్న గదికి మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

30/525- డివిజన్ పరిధిలో గతంలో మరియు నూతనంగా ఆమోదించబడిన వీధి పేరులు సూచించే బోర్డులను ప్రతి వీధికీ ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

31/526- 4వ డివిజన్ గురునానక్ రోడ్డు జంక్షన్ రామవరప్పాడు రింగు సెంటర్ కు వెళ్ళు జంక్షన్ లో ఒక Electrical Pole అడ్డముగా ఉన్నది. ఆ Electrical Pole traffic కి అడ్డం లేకుండా మరియు

ఎటువంటి Accidents కి తావు లేకుండా ప్రక్కకి జరుపవలసినదిగా మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవలసినదిగా Electrical Department వారిని కోరుచు తీర్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

32/527- 4వ డివిజన్ Dairy Colony open space స్థలం షుమారు 200 గజములు ఉన్నట్లుగా తెలియవచ్చింది. సదరు స్థలమును అన్యాక్రాంతముగా ఆక్రమించుటకు అనేకసార్లు ప్రయత్నములు జరిగినవి, జరుగుచున్నవి మరియు స్థలమును సరిహద్దు వారు కొద్ది కొద్దిగా ఆక్రమించుకొనుటకు ప్రయత్నములు చేయునట్లుగా ఫిర్యాదులు వచ్చుచున్నవి. నగరపాలక సంస్థ అవసరముల దృష్ట్యా సదరు స్థలము నందు ఇంజనీరింగ్ సెక్షన్ ఆఫీస్ మరియు శానిటరీ ఆఫీస్ నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన</u>:**

33/528- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో ఈ క్రింది తెల్పిన ప్రాంతాలలో కొత్త కరెంటు స్తంభాలు వేసి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1) లంకె వెంకటేశ్వర రావు ఇంటి రోడ్డులో డోర్ నెం.6-13/3-37 ప్రాంతంలో 3 ప్రాంతాలలో 3 కొత్త స్తంభాలు + లైట్లు వేయవలెను;
2) రమణ ఇంటి రోడ్డులో డోర్ నెం.6-13/3-48 వద్ద;
3) గొలుసు సాంబశివ రావు ఇంటి వీధి డోర్ నెం.6-13/2-14 వద్ద;
4) దొడ్డా నాగరాజు ఇంటి రోడ్డు డోర్ నెం.6-13/3-40 వద్ద.,

కొత్త కరెంటు స్తంభాలు వేసి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:**

34/529- విజయవాడ రామరాజ్యనగర్ కబేళా రోడ్డు రోటరీ నగర్ నందు గల నగరపాలక సంస్థకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మించి యున్నారు. ప్రస్తుతం కమ్యూనిటీ హాల్ కు ఏ విధమైన పేరు పెట్టనందున స్థానికముగా వుండి పార్టీలకు అతీతంగా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ మరియు సేవా కార్యక్రమాలలో ముందుండి గత 40 సం.లుగా ప్రజలకు సేవ చేసిన "కీ.శే. మైలవరపు కనకరత్నం ఆదినారాయణ" గారు వన్ టౌన్ బుద్ధా వారి దేవస్థానం ట్రస్ట్ మెంబర్ గా కూడా పని చేసినారు. కావున సదరు కమ్యూనిటీ హాలుకు వారి పేరు కీ.శే.మైలవరపు కనకరత్నం ఆదినారాయణ" పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

35/530- 16వ డివిజన్ భూపేష్ గుప్తా నగర్ ప్రాంతమందు 2014 మరియు 2019 మధ్య కాలంలో మంచినీటి సౌకర్యము కొరకు ప్రతి గృహమునకు డొనేషన్ ఛార్జీలు వసూలు చేసి రెండు సంవత్సరములు తరువాత పైపు లైన్లు వేసి గృహములకు మంచినీటి సౌకర్యము కలుగజేసినారు. నెలవారీ చెల్లించవలసిన ఛార్జీలు డొనేషన్ కట్టిన నెల నుంచి చెల్లించవలసినదిగా డిమాండ్ లు ఇచ్చినారు. సదరు విషయం పైన సచివాలయ సిబ్బంది విచారణ చేసి నిజ నిర్ధారణ నివేదిక ఇచ్చినప్పటి నుండి ఈరోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోనందున ఒకేసారి పెద్ద మొత్తములో మంచినీటి ఛార్జీలు చెల్లించుట కష్టం అవుతుంది. కనుక, సదరు సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/531- 16వ డివిజన్ లోని భూపేష్ గుప్తా నగర్, కళా నగర్ గృహముల వారికి మురుగునీటి పారుదల సౌకర్యము లేనందు వలన వారి యొక్క వాడుక నీరు వర్షపు నీరు పోవుటకు అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:**

37/532- లెనిన్ సెంటర్ లో ఉన్న Bus stop దగ్గర ఉన్న Readymade shop వారికి వ్యాపారానికి చాలా ఇబ్బందిగా ఉన్నదని రెడీమేడ్ షాపుల యజమానులు వచ్చి ప్రజా ఫిర్యాదుల కమిటీ

Chairman అయిన నాకు లిఖితపూర్వకముగా ఇవ్వడం జరిగింది. కావున ఈ సమస్య లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి కొండాయగుంట మల్లేశ్వరి, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:**

38/533- 27వ డివిజన్ లోని దుర్గాపురం లోని స్వతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరుతో వంతెనను 1997లో నిర్మించినారు. కాబట్టి ఆ జాతీయ వాది యొక్క చరిత్ర భావి తరాలకు అందించే విధంగా ఆ వంతెన దగ్గరగా ఉన్న సర్కిల్ ను "స్వతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సర్కిల్" నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(దీనితోపాటు స్థానికుల లెటర్ ను జతపరచడమైనది)*

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

39/534- 33వ డివిజన్ సత్యనారాయణపురం లోని AKTP MCH స్కూల్ ప్రాంగణంలో నిర్మించిన నూతన బహుళ అంతస్తులు పాఠశాల కొత్త క్లాస్ రూమ్ భవనములు షుమారు 80% పూర్తి అయి ఫ్లోరింగ్, ప్లాస్టింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్, ఫ్యాన్లు మరియు లైట్ల అమరిక, భవనమునకు రంగులు వేయడం వంటి కీలక పనులు ఇంకా పెండింగ్ లో ఉండటంతో షుమారు 20 లక్షలు విలువైన పనులు పూర్తి చేయవలసి యున్నది. ఈ పనులు పూర్తి కాకపోవడం వలన విద్యార్థులు మరియు సిబ్బంది వినియోగానికి పూర్తిగా అనుకూలంగా లేకుండా ఉండటమే కాకుండా విద్యార్థుల భద్రతకు ఆటంకం కలుగుతున్న నేపధ్యంలో పెండింగ్ లో పనులకు త్వరితగతిన పూర్తి చేయుటకు అవసరమైన అనుమతులు మరియు నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

40/535- గత కొన్ని సంవత్సరములుగా ఉద్యానవన విభాగానికి ADH గారు అధిపతిగా వారి పర్యవేక్షణ లో ఉద్యానవన సిబ్బంది మరియు ఇంజనీరింగ్ (పార్కు సెక్షన్) సిబ్బంది పని చేసేవారు. పార్కు అభివృద్ధి పనులు చాలా సులభతరంగా, వేగంగా జరిగేవి. ఈ మధ్య కాలంలో ఇంజనీరింగ్ (Parks) విడదీయటం వలన పార్కు అభివృద్ధి పనులలో పురోగతి లేదు. పనుల పర్యవేక్షణ మరియు రికార్డింగ్ కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతున్నది. ఈ సమన్వయం లోపం వలన పార్కు అభివృద్ధి సరిగ్గా జరగడం లేదు. ఈ విషయములో కాంట్రాక్టర్స్ కూడా చాలా ఇబ్బంది పడుతూ పనులు చేయడంలేదు. ఈ సెక్షన్ కు ఇద్దరు అధిపతులు అవసరం లేదు. కావున, ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగ్ (Park) సెక్షన్ ను DDH, VMC వారి విభాగానికి కలిపినట్లయితే పార్కుల అభివృద్ధి సులభతరం చేయుటకు అనుకూలంగా ఉంటుంది. దానివలన కాంట్రాక్టర్ కూడా ఎలాంటి వత్తిడి / ఇబ్బంది లేకుండా పని చేస్తారు. Amaravati Development Corporation Ltd., Greater Visakha Municipal Corporation ఈ విధానం అమలులో ఉన్నదని పలువురు కాంట్రాక్టర్స్ తెలిపినారు. కావున, మన నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన చేయుచున్నాను.

**<u>శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>:**

41/536- గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యాన విభాగానికి ADH గారు వారి పర్యవేక్షణ లో ఉద్యానవన సిబ్బంది మరియు ఇంజనీరింగ్ (పార్కు సెక్షన్) సిబ్బంది పని చేసేవారు. పార్కు అభివృద్ధి పనులు చాలా సులభతరంగా, వేగంగా జరిగేవి. ప్రస్తుత పరిస్థితులలో ఇంజనీరింగ్ విభాగము (Parks) విడదీయటం వలన పార్కు అభివృద్ధి పనులలో పురోగతి లేదు. పనులు పర్యవేక్షణ మరియు బుక్ రికార్డింగ్ విషయములో కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుంది. ఈ సమన్వయ లోపం వలన గ్రీనరీ అభివృద్ధి పనుల విషయంలో పనులు జరగడం లేదు. అదేవిధంగా కాంట్రాక్టర్స్ వారు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విభాగమునకు ఇద్దరు అధిపతులు అవసరంలేదు. ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగ్ విభాగము నందు DDH VMC వారి విభాగానికి అనుసంధానము చేసినట్లయితే పార్కుల అభివృద్ధి పనులు సులభతరం చేయుటకు అనుకూలంగా ఉంటుంది. అలా చేయటం వలన కాంట్రాక్టర్స్ వారికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ విధానమంతా GVMC మరియు ADCL వారు అమలు చేసారని కొందరు కాంట్రాక్టర్స్ తెలిపినారు. అన్ని పనులు చేయుట

PH Workers, Canal bunds, New Parks Development నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, గ్రీనరీ పనులు అనువుగా జరిగేటట్లు చర్యలు చేసుకోవాలని ప్రతిపాదన చేయుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

42/537- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు 'D' బ్లాకు నందు గల కళ్యాణమండపమునకు రిపేర్ వర్క్స్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ వారికి వచ్చిన ప్రతిపాదనలు</u>**

***<u>క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.87, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

43/538- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల దర్గా ప్లాట్స్ సర్వే నెం.63 లో గల ఫౌండ్రీ రోడ్డు నుండి స్వాతి రోడ్డు వరకు గల 60-30 అ. రోడ్డును "Ratan Tata Road" గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను. Ratan Tata గారు ఎన్నో ఇండస్ట్రీస్ నిర్మించి లక్షల మందికి ఉపాధి కల్పించినారు మరియు దేశ సంక్షేమ కార్యక్రమాలలో వారు భాగస్వాములైనారు. అందువలన సదరు రోడ్డుకు **"Ratan Tata Road"** గా నామకరణము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*
***(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.78, తేది.22-11-2025 నందు వాయిదా వేయడమైనది.)***

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.88, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

44/539- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో గల దర్గా ప్లాట్స్ సర్వే నెం.63 లో గల వెంకటేశ్వర రావు ఫౌండ్రీ రోడ్డు నుండి P.R.K. బిల్డింగ్ రోడ్డుకు మధ్యలో గల 40 అడుగుల రోడ్డుకు **"Dr. A.P.J. Abdul Kalam Road"** గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను. అబ్దుల్ కలాం గారు ప్రముఖ శాస్త్రవేత్తగా మరియు రాష్ట్రపతిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించారు. కావున, పై పేరును ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*
***(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.79, తేది.22-11-2025 నందు వాయిదా వేయడమైనది.)***

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.90, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

45/540- 43వ డివిజన్ పరిధిలో గల బొమ్మారెడ్డి సీతారెడ్డి కాలనీ రెండవ రోడ్డుకు **"జక్కిరెడ్డి పెద్ద సుబ్బారెడ్డి గారి వీధి"** గా నామకరణం చేయగలరని స్థానిక ప్రజలు కోరియున్నారు. స్థానిక ప్రజల సంతకాలు సేకరణ చేసి ఇవ్వడం జరిగింది.
***(కౌన్సిల్ సమావేశపు తీర్మానము నెం.348, తేది.10-12-2025 నందు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.)***

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.91, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

46/541- 43వ డివిజన్ పరిధిలో గల బొమ్మారెడ్డి సీతారెడ్డి కాలనీ రెండు ప్రధానదారులు కలవు. మొదటి రోడ్డుకు కొండ్రెడ్డి వారి వీధిగా నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.
***(కౌన్సిల్ సమావేశపు తీర్మానము నెం.349, తేది.10-12-2025 నందు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.)***

**<u>పట్టణ ప్రణాళికా విభాగం వారు ఈ క్రింది ప్రియాంబులును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.93, తేది.07-02-2026 నందు ఆఫీస్ వారి రిమార్కులను ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

47/542- శ్రీ నెలిబండ్ల బాలస్వామి, గౌరవ 23వ డివిజన్ కార్పొరేటర్ మరియు TDP ఫ్లోర్ లీడర్ గారు, 23వ డివిజన్ గవర్నర్ పేట, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా గల YSR పార్కు లో మాజీ శాసన సభ్యులు స్వర్గీయ "శ్రీ వంగవీటి మోహన రంగా" గారు కాంస్య విగ్రహమును రాధా రంగ మిత్ర మండలి, విజయవాడ వారి ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇప్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించియున్నారు.

అందుపై క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.37, తేది.01-09-2025 నందు "స్థల సేకరణ వివరములను పూర్తిగా పరిశీలించి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించి" యున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్కులు</u>**

ఇందు నిమిత్తమై తెలియచేయునది ఏమనగా గౌరవ సుప్రీమ్ కోర్టు వారి ఉత్తర్వులు S.L.P.(C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 నందు పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, సైడ్ వే లు మరియు ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహము / ఎటువంటి నిర్మాణములకు అనుమతులు ఇవ్వకూడదని ఆదేశములు ఇచ్చియున్నందున మరియు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc.No.21030/259/2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో విగ్రహాలు / స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు G.O.Ms.No.18, తేది.18-2-2013 ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారను విషయమును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.G4-115947/2025 – E.No.101935)

**<u>పట్టణ ప్రణాళికా విభాగం వారు ఈ క్రింది ప్రియాంబులును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.94, తేది.07-02-2026 నందు ఆఫీస్ వారి రిమార్కులను ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

48/543- శ్రీ V.N.D.S.మూర్తి, గౌరవ 33వ డివిజన్ కార్పొరేటర్ గారు శివాజి ట్రస్ట్ వారి కోరిక మేరకు BRTS రోడ్డు శారద కళాశాల వద్ద "శివాజీ" విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుచూ క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారికి ప్రతిపాదించి యున్నారు. అందుపై సదరు ప్రత్యేక కమిటీ వారు వారి తీర్మానము నెం.46, తేది.01-09-2025 నందు టౌన్ ప్లానింగ్ సెక్షన్ వారిని ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్కులు</u>**

అందుపై ఈ కార్యాలయపు టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము గౌరవ సుప్రీమ్ కోర్ట్ వారి ఉత్తర్వులు S.L.P.(C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 నందు పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, సైడ్ వే లు మరియు

ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహము / ఎటువంటి నిర్మాణము చేపట్టకూడదని ఆదేశములు ఇచ్చియున్నందున మరియు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc.No.21030/259/2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో విగ్రహాలు / స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు G.O.Ms.No.18, తేది.18-2-2013ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించినందున మరియు విగ్రహ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతము BRTS రోడ్డు మార్జిన్ లో ఉన్నందున ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, ఫుట్ పాత్ లు మరియు ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ఎటువంటి అనుమతి ఇవ్వబడదను విషయమును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.G4-114798/2025 – E.No.100077)

**<u>పట్టణ ప్రణాళికా విభాగం వారు ఈ క్రింది ప్రియాంబులును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.95, తేది.07-02-2026 నందు ఆఫీస్ వారి రిమార్కులను ఆమోదిస్తూ, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

49/544- శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు గారు, గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు విజయవాడ సెంట్రల్ MLA గారు కౌండిన్య సనాతన సమితి కోరిక మేరకు సంగీత స్వర చక్రవర్తి సరిగమల రారాజు, పద్మవిభూషణ్ శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ గారు వారి ప్రధాన గురువులు సాక్షాత్ త్యాగరాజ స్వరూపులు సంగీత సామ్రాట్ గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు రామకృష్ణాపురంలో నివసించడం ద్వారా ఆ ప్రదేశానికి రామకృష్ణాపురం గా పేరు గాంచినదనియు, కావున, “శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు” గారి విగ్రహము ఏర్పాటు మరియు వాకింగ్ ట్రాక్, ఉద్యానవనం నిర్మాణం కొరకు, రామకృష్ణాపురం, దేవినగర్, ఎంట్రన్స్ బుడమేరుని ఆనుకుని రైల్వే బ్రిడ్జి వరకు ఉన్న కట్ట ప్రదేశములో ఏర్పాటుకు ప్రతిపాదించియున్నారు. అందుపై క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.27, తేది.01-09-2025 నందు ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్కులు</u>**

ఇందు నిమిత్తమై విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చు విషయములో తెలియచేయునది ఏమనగా, గౌరవ సుప్రీమ్ కోర్టు వారి ఉత్తర్వులు SLP(C) No.8519/2006, తేది.18-1-2013 ననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారు జారీ చేసిన G.O.Ms.No.18, తేది.18-2-2013 నందు పబ్లిక్ రోడ్లు, పేవ్ మెంట్లు, సైడ్ వే లు మరియు ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహము / ఎటువంటి నిర్మాణములకు అనుమతులు ఇవ్వకూడదని ఆదేశములు ఇచ్చియున్నందున మరియు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎ.పి., వారు జారీ చేసిన సర్క్యులర్ Roc.No.21030/259/2025/G, తేది.8-6-2025 నందు పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో విగ్రహాలు / స్మారక చిహ్నాలు ఏర్పాటు విషయంలో రవాణా, రోడ్లు & భవనాలు (రోడ్లు-1) విభాగము వారి G.O.Ms.No.55, తేది.8-4-2003 మరియు G.O.Ms.No.18, తేది.18-2-2013ల నందు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను పాటిస్తూ పబ్లిక్ ప్రదేశములు / రోడ్లలో గల అనధికార విగ్రహములు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగ్ లు వెంటనే తొలగించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నరను విషయమును క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.G4-105447/2025 – E.No.86851)

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.97, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

50/545- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో ఉన్న హజ్రత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గా ఇప్పటికి షుమారుగా 439 సం.ల చారిత్రాత్మక ఇతిహాసం ఉన్న దర్గా గా పేరు గాంచి ఉన్నది.

సదరు దర్గా విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ 41వ డివిజన్ పరిధిలో ఉండి యున్నది. వెంకటేష్ ఫౌండ్రీ దగ్గర నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న రోడ్డును **"HAZRATH SYED GALIB SHAHEED (RA) రోడ్డు"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను. Door Number From 76-17/4 to 158/8.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత చేయడమైనది.)*

**<u>శ్రీ జాస్తి సాంబశివ రావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.98, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

51/546- వెటర్నరీ కాలనీ అభివృద్ధి సేవా సంఘం వారి కోరిక మేరకు గత 33 సం.లుగా వెటర్నరీ కాలనీ 2వ రోడ్డు, 4వ రోడ్డు కూడలి యందు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వైభవముగా కూడలి యందు నిర్వహించుచున్నారు. వాడుక భాషలో శ్రీ సీతారాముల కళ్యాణ సెంటర్ అని పిలుచుకోవటం జరుగుచున్నది. ఇప్పటివరకు సదరు కూడలికి ఎటువంటి పేరు లేదు. కావున, వెటర్నరీ కాలనీ అభివృద్ధి సేవా సంఘం వారి కోరిక మేరకు 2వ రోడ్డు, 4వ రోడ్డు కూడలికి **"శ్రీ సీతారామ కళ్యాణ చౌక్"** గా నామకరణం చేయుటకు ప్రతిపాదన చేయుచున్నాను.
*(వెటర్నరీ కాలనీ అభివృద్ధి సేవా సంఘం వారి లేఖ జత చేయడమైనది.)*

**<u>శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, గౌ. మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.99, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

52/547- 46వ డివిజన్ పరిధి లో రాకేశ్ పబ్లిక్ స్కూల్ ఎదురు, శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ ప్రక్క సందు సిండికేట్ బ్యాంక్ కాలనీ 3వ రోడ్డులో ప్లాటు నెం.35, 37, 38 మరియు 43ఎ వరకు నివాసముంటున్న గృహాలకు అడ్రస్ లు వ్రాసుకొనుటకు వీధి పేరు ఇప్పటివరకు లేదు. కావున, ఆ యొక్క వీధికి **"లయన్ రాజగిరి సోమేశ్వరరావు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరియున్నారు. కావున, ప్లాటు నెం.35, 37, 38 మరియు 43ఎ వరకు గల వీధికి **"లయన్ రాజగిరి సోమేశ్వరరావు"** గారి పేరు పెట్టుటకు ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ వారి తీర్మానముతో కౌన్సిల్ లో ప్రతిపాదన ఆమోదించుటకు కావలసిన చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ను జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.100, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

53/548- 38వ డివిజన్ పరిధి నందు 21073119 సచివాలయం పరిధి లోని కుమ్మరిపాలెం సెంటర్ వద్ద నున్న వీధికి ప్రజల విజ్ఞప్తి మేరకు **తాజ్ మస్జిద్ వీధి** గా ప్రతిపాదన చేస్తూ ఈ యొక్క వీధికి 1-1/6-1 నుండి 1-1/7-20 వరకు ఉన్న వీధిని "**తాజ్ మస్జిద్ వీధి" గా** ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ను జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.101, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

54/549- 38వ డివిజన్ పరిధి నందు 21073119 సచివాలయం పరిధి లోని కుమ్మరిపాలెం సెంటర్ వద్ద నున్న వీధికి ప్రజల విజ్ఞప్తి మేరకు **అజీమ్ వీధి** గా ప్రతిపాదన చేస్తూ ఈ యొక్క వీధికి 1-1/6-40 నుండి 1-1/6-42 వరకు ఉన్న వీధిని **"అజీమ్ వీధి" గా** ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ను జత పరచడమైనది.)*

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.102, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

55/550- 38వ డివిజన్ పరిధి నందు 21073119 సచివాలయం పరిధి లోని కుమ్మరిపాలెం సెంటర్ వద్ధ నున్న వీధికి ప్రజల విజ్ఞప్తి మేరకు **ఇస్మాయిల్ వీధి** గా ప్రతిపాదన చేస్తూ ఈ యొక్క వీధికి 1-1/6-6 నుండి 1-1/6-32 వరకు ఉన్న వీధిని **"ఇస్మాయిల్ వీధి"** గా ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ను జత పరచడమైనది.)*

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.103, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

56/551- కుమ్మర నాగేశ్వర రావు గారు 18వ డివిజన్ లో రాణీగారితోట లో 40 సం.ములుగా నివసిస్తూ, స్థానిక ప్రజలకు అభివృద్ధి పనులలో తోడుగా ఉంటూ, డివిజన్ అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతూ మరియు స్థానిక సమస్యలలో ముందుండి పోరాడే సమస్యలు పరిష్కరించుటలో తన వంతు పాత్రను పోషించేవారు.

18వ డివిజన్ లో గల ఫీడర్ రోడ్డు లో ఉన్నటువంటి పార్కు వెనుక వైపున గల వీధికి ఇంతవరకు ఏ పేరు లేదు. కాబట్టి, డోర్ నెం.41-28-113 నుండి 41-28-125 వరకు గల వీధికి పైన తెలిపిన **"కుమ్మర నాగేశ్వరరావు గారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(పైన తెల్పిన వీధి పేరుకు ఆమోదము తెలుపుతూ చేసిన సంతకముల జాబితా ఇందుతో జతపరచడమైనది.)*

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.105, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

57/552- 4వ డివిజన్ లోని భారతీ నగర్ లో ఉన్నటువంటి కడియాల శివరామ కృష్ణయ్య పార్కు లోపల నిర్మించినటువంటి బిల్డింగ్ నకు **"కడియాల బసవపూర్ణ కృపావతి"** అను పేరును నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.106, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

58/553- 4వ డివిజన్ పరిధిలో గల భారతీ నగర్ లో కడియాల శివరామ కృష్ణయ్య పార్కు నకు ఎక్కువ మహిళలు వచ్చుచున్నందున, ఆ పార్కు నకు **"కడియాల శివరామ కృష్ణయ్య మహిళా మరియు పిల్లల పార్కు"** గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉద్ధంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.107, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

59/554- 1వ డివిజన్ పరిధిలోని బుడమేరు కాలువ ప్రక్కన నివసిస్తున్న స్థానిక ప్రజలు గంగానమ్మ గుడి వద్ద నుండి మర్రి చెట్టు మీదగా (డోర్ నెం.49-4-1 నుండి) ఇన్నర్ రింగ్ రోడ్డు ఫ్లై ఓవర్ వరకు ఉన్నటువంటి రోడ్డుకు "**శ్రీమతి ఉద్ధంటి సునీత సురేష్ మార్గ్**" గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు సంతకాలతో కూడిన అభ్యర్థన మేరకు సదరు నామకరణము ఆమోదము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను. గత 5 సం.లుగా స్థానిక

కార్పొరేటర్ గా ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సేవలకు గుర్తుగా సదరు పేరును పెట్టాలని కోరినారు. కనుక, సదరు పేరును ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానికుల అభ్యర్ధన మరియు సంతకములతో కూడిన అర్జీని జతపరచడమైనది).*

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.108, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

60/555- మధురానగర్ పప్పుల మిల్లు ఎదురు వీధి డోర్ నెం.21-15-1 నుండి 21-15-18 వరకు గల వీధికి స్థానికురాలు అందరికి సుపరిచితురాలైన **"కీ.శే. శ్రీమతి పసుపులేటి భారతమ్మ"** పేరు పెట్టవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.109, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

61/556- గుణదల 1వ డివిజన్ పరిధిలో PASTORAL CENTRE ఎదురుగా ఆదర్శ కాలనీ రోడ్డు నెం.9వ వీధికి స్థానికుల కోరిక ప్రకారం "**కీ.శే. బత్తుల లక్ష్మీ కనకారావు**" పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.
*(ఇందుతో పాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.110, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

62/557- 1వ డివిజన్ గుణదల డోర్ నెం.49-4-12/2 నుండి 49-4-22/1/F వరకు గల గుణదల నుండి నున్న రోడ్డు వరకు స్థానికుల అభ్యర్ధన మేరకు విజయవాడకు ఎంతో సేవ చేసినటువంటి మాజీ మంత్రి వర్యులు **"కీ.శే. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి రోడ్డు**" గా నామకరణము చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.112, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

63/558- గుణదల 1వ డివిజన్ నందు గల డోర్ నెం.49-4-12/6 నుండి 49-4-28 వరకు గల దీప నివాస్ ప్రక్క రోడ్డు నకు స్థానికుల అభ్యర్ధన మేరకు విజయవాడ నగరానికి ఎంతగానో సేవా కార్యక్రమములు మరియు అభివృద్ధి పనులు చేసినటువంటి మాజీ మంత్రివర్యులు దివంగత **"కీ.శే. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) ఘాట్ రోడ్డు**"గా నామకరణం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.113, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

64/559- గుణదల రైల్వే స్టేషన్ వెళ్ళే దారికి అనగా డోర్ నెం.49-4-18/4B గల వీధికి "శ్రీమతి ఉద్దంటి సునీత వీధి" గా పేరు పెట్టాలని స్థానిక ప్రజలు సంతకాలతో కూడిన అభ్యర్ధన మేరకు సదరు వీధికి **"శ్రీమతి ఉద్దంటి సునీత వీధి"** గా నామకరణము చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌ. డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.114, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

65/560-- 58వ డివిజన్ లో Excel Factory కి సమాంతరముగా డోర్ నెం.43-137-20 నుండి డోర్ నెం. 43-137-40 (ఉత్తరం) 43-138-20 నుండి 43-138-1 మధ్య గల రోడ్డునకు **"షేక్ ఖాన్ సాహెబ్ గారి వీధి"** అని నామకరణం చేయుటకు ఈ రోడ్డు నందు నివసించు వారి అభ్యర్ధన మేరకు ప్రతిపాదించుచున్నాను. మరియు ఈ రోడ్డుకు ఎటువంటి పేరు పూర్వము లేదు. ఈ దరఖాస్తుతో పాటు వీధిలోని నివాసితుల యొక్క సంతకములు కూడా సేకరించియున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది).*

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.115, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

66/561- మాకినేని బసవ పున్నయ్య నగరపాలక సంస్థ క్రీడా స్టేడియం నందు అన్ని క్రీడల వినియోగం కొరకు అవసరమైన క్రీడాభివృద్ధి సౌకర్యాలు ఏర్పాటుకి తగు చర్యలు చేపట్టాలి.

స్టేడియం మెయిన్ గేట్లు రెండింటి వద్ద గతంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయబడి వున్నవి. ప్రస్తుతం అవి తొలగించారు. కావున వాటి స్థానంలో వెంటనే నూతనంగా **నేమ్ బోర్డులు** ఏర్పాటు చేయవలెను.

స్టేడియం లో పూర్తి స్థాయి క్రీడల వినియోగం కొరకు అవసరమైన అదనపు సిబ్బందిని నలుగురిని (4) ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.116, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

67/562- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం గ్రౌండ్ నందు **క్రికెట్ పిచ్** ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ కొంగితల లక్ష్మీపతి, 29వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.117, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

68/563- 29వ డివిజన్ మధురానగర్ లో రమాదేవి స్కూల్ వెనుక రోడ్డుకు ఇప్పటి వరకు ఎటువంటి వీధి పేరు లేనందున ఆ వీధికి **"పెద్దిరెడ్డి సత్యనారాయణ గారి వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక ప్రజల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.118, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

69/564- 7వ డివిజన్ నెహ్రూ నగర్ లోని ఇందుపల్లి డేవిడ్ రాజు గారు (డోర్ నెం.37-4-14) ఇంటి దగ్గర నుండి దొండపాటి జాన్ మిశ్రా గారి (డోర్ నెం.36-8-38) ఇంటి వరకు **"మున్నంగి జైపాల్ గారి వీధి"** పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన కాపీని జతపరచడమైనది).*

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.119, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

70/565- 7వ డివిజన్ వుడ్ పేటలో చిలక ఆరోగ్యం గారి (డోర్ నెం.36-5-22) ఇంటి దగ్గర నుండి కె.మేరి గారు (డోర్ నెం.36-5-25) ఇంటి వరకు **"జుజ్జువరపు రూబేను గారి వీధి"** గా పేరు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది).*

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.120, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

71/566- 2వ డివిజన్ లో ప్రతి వీధి పేరుకు **Name Board** పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.121, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

72/567- మాచవరం పరిధిలో గల వాణి స్కూల్ ప్రక్క సందు అనగా కార్ల్ మార్క్స్ రోడ్డు నుండి కొండ పైకి వెళ్ళు మార్గం డోర్ నెం.32-40-3, 32-40/3-32 మరియు 32-40/1-67 లను కలుపుతూ వెళ్ళు మార్గమునకు ఏ పేరు లేనందున డివిజన్ అభివృద్ధి చేసినటువంటి మాజీ మంత్రివర్యులు **"కీ.శే. దేవినేని రాజశేఖర్ (నెహ్రూ)"** గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది).*

**<u>శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.122, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

73/568- 62వ డివిజన్ లోని "శ్రీ నెలకుదిటి శ్రీనివాస రావు గారు" గత 50 సంవత్సరములుగా నివాసం వుంటూ స్థానిక ప్రజలకు అండగా వుంటూ వరదల సమయాల్లో గానీ, కరోనా వచ్చిన సమయంలో గాని స్థానిక ప్రజలకు సహకారం అందిస్తూ అన్ని సమయాల్లో అందుబాటులో ఉన్నటువంటి వ్యక్తిగా, స్థానిక ప్రజల కోరిక మేరకు డోర్ నెం.77-16-44 నుండి డోర్ నెం. 77-184-16 వరకు (LBS నగర్ నుండి రాజీవ్ నగర్ వరకు కట్ట మీద రోడ్డునకు **"శ్రీ నెలకుదిటి శ్రీనివాస రావు గారి రోడ్డు"** గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతో పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది).*

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.123, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

74/569- విజయవాడ నగర పరిధిలో గల 50వ డివిజన్ మహంతీపురం పొట్టి శ్రీరాములు కాలేజీ గేటు ప్రక్కన గల వినాయకుడి గుడి ఎదురు రోడ్డు డోర్ నెం.7-4-2 నుండి డోర్ నెం.7-4-10 వరకు మరియు డోర్ నెం.7-4-91 నుండి డోర్ నెం.7-4-47 వరకు గల ఈ వీధికి మహంతీపురమునకు ఎన్నో సేవా కార్యక్రమములు జరిపించిన మంచి వ్యక్తిత్వము గల వారు బంకా లక్ష్మీకాంతమ్మ గారు. కావున, పైన తెలిపిన వీధి కి **"బంకా లక్ష్మీకాంతమ్మ వీధి"** గా నామకరణము చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.
(*ఇందుతో*పాటు స్థానిక నివాసితుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది).

**శ్రీమతి యర్లగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.124, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

75/570- 64వ డివిజన్ లోని శివారు ప్రాంతమైన పాత కుందావారి కండ్రిక లో యాదవులు నివాసము వుండే ఏరియాలోని 20 వీధులకుగాను వాటిలో 14 వీధులకు యాదవుల బజార్ 1వ లైన్, 2వ లైన్ అదే విధంగా గత కౌన్సిల్ సమావేశము నందు ఈ ప్రతిపాదనను ఆమోదించి, 14 వీధులకు నేమ్ బోర్డులు నిర్మించి యున్నారు. కావున, ఇంకా మిగిలియున్న ఆరు వీధులకు స్థానిక యాదవ సోదరుల అభీష్టం మేరకు యాదవుల బజార్ 15వ లైన్, 16వ లైన్, 17వ లైన్, 18వ లైన్, 19వ లైన్, 20వ లైన్ వరకు తదితర అధికారులకు మరియు ఇంతరత్రా వారికి అడ్రస్ లు ఈజీగా తెలుసుకొనేందుకు స్థానిక యాదవ నివాసితుల కోరిక మేరకు పైన తెలుపబడిన **6 వీధులకు నేమ్ బోర్డు లు ఏర్పాటు** చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క సంతకముల లేఖను జతపరచడమైనది).*

**శ్రీమతి యర్లగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.125, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

76/571- 64వ డివిజన్ NGO S/A కాలనీలోని ప్లాట్ నెం.289 సొంత ఇల్లు కలిగి సుమారు 30 సం.ములుగా నివాసము ఉంటున్న శ్రీ పందిరి శ్రీనివాస్ (వాసు) గారు ఆ ఏరియాలో పెద్ద తరహాగా వుంటూ ఆర్ధిక స్థితిమంతునిగా, అ ఏరియాలోని నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా నేను వున్నాను అంటూ, ముందుండే వ్యక్తిగా అలాగే కోవిడ్ సమయంలో మరియు వరదల సమయంలో వస్తు రూపేణా ధన రూపేణా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసియున్నారని నేను ప్రత్యక్షముగా పరిశీలించియున్నాను. కావున, వారి సేవలకు గుర్తుగా ప్లాట్ నెం.270 నుండి 284 వరకు 313 నుండి 308 వరకు గల వీధికి **"పందిరి వారి వీధి"** గా నామకరణము చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క సంతకముల లేఖను జతపరచడమైనది).*

**శ్రీమతి యర్లగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.126, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

77/572- అక్కిశెట్టి నారాయణ రావు గారు ప్రజాశక్తి నగర్ లో దశాబ్దాలుగా నివసించియున్నారనియూ మరియు ఏరియాలోని సంఘ పెద్దగా అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోతూ తన వంతుగా వివిధ రకాలుగా సేవలందించియున్నారు. వారు నివాసము వుండే వీధిని "అక్కిశెట్టి నారాయణ రావు వీధి" అని అక్కడి స్థానిక ప్రజలు పిలుస్తుంటారు. కావున, ఆ యొక్క వీధిలోని డోర్ నెం.77-114-19 నుండి డోర్ నెం.77-114-22 వరకు; డోర్ నెం.77-114-13 నుండి డోర్ నెం.77-114-2F వరకు గల వీధికి **"శ్రీ అక్కిశెట్టి నారాయణ రావు వీధి"** గా నామకరణము చేయలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క సంతకముల లేఖను జతపరచడమైనది).*

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.127, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

78/573- 22వ డివిజన్ లోని సత్యం గారి హోటల్ సెంటర్ లో గతంలో బియ్యం కొట్లు ఉండటం వలన దానికి వాడుక భాషలో బియ్యం కొట్లు బజార్ గా పిలవటం జరిగింది. ఆ బజార్ కి **"గుళ్ళపల్లి భగత్ సింగ్ రోడ్డు"** గా పేరు పెట్టవలసినదిగా స్థానికులు కోరడం జరిగింది. వారి కుటుంబం స్వాతంత్ర్య సమర యోధులుగా ఉన్నారు. కావున ఆ రోడ్డుకు వారి పేరును పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క సంతకముల లేఖను జతపరచడమైనది).*

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌ. డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.128, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

79/574- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ పరిధి లోని అజిత్ సింగ్ నగర్ నందలి "మాకినేని బసవ పున్నయ్య మల్టీ పర్పస్ స్టేడియం" నందు ఇప్పటివరకు క్రికెట్, హాకీ, వాలీ బాల్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో వంటి బహుళ ఆటలతో పాటుగా స్థానికులకు వాకింగ్ చేసుకొనుటకు అందుబాటులో ఉన్నది.

ప్రస్తుతం స్టేడియం నందు ఫుట్ బాల్ కొరకు మాత్రమే పరిమితం చేయుట వలన స్థానికులకు, అనేకమంది క్రీడాకారులకు ఇబ్బందికరంగాను మరియు ఆ ప్రాంతములో ఏ విధమైన క్రీడా ప్రాంగణాలు లేకపోవటం వల్ల అన్ని రకాల క్రీడాకారులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. కావున, "మాకినేని బసవ పున్నయ్య మల్టీ పర్పస్ స్టేడియం" గతంలో మాదిరిగా అన్ని రకాల ఆటలు ఆడుకొనుటకు వాకింగ్ మరియు సింగ్ నగర్ పరిసర ప్రాంతాల గల నగరపాలక సంస్థ మరియు వివిధ ప్రైవేట్ పాఠశాలల పిల్లలకు కూడా ఈ స్టేడియం అందుబాటులో ఉంటుంది.

కావున, "మాకినేని బసవ పున్నయ్య మల్టీ పర్పస్ స్టేడియం" నందు యధావిధిగా అన్ని క్రీడలకు అనుమతించే విధంగా చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదించుచున్నాను.
*(దీనితో పాటుగా స్థానిక క్రీడాకారులు సమర్పించిన అర్జీని జత పరచడమైనది)*
*(ఇందుతోపాటు స్థానిక నివాసితుల యొక్క సంతకముల లేఖను జతపరచడమైనది).*

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌ. డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.129, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

80/575- ఇందిరా నాయక్ నగర్ ASR Road 3వ లైను డోరు నెం.43-106/1-4 గల 3వ లైనుకు **"కీ.శే. శ్రీ పొనుగోటి వెంకట రెడ్డి గారి వీధి"** గా నామకరణం చేయాలని స్థానిక ప్రజల అభ్యర్ధన. గత 40 సం.లుగా నివాసం ఉంటూ గౌరవప్రదమైన వ్యక్తి గా వారి జీవిత కాలంలో ఆ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసినారు.

కావున ASR Road 3వ లైనుకు **"శ్రీ పొనుగోటి వెంకట రెడ్డి వీధి"** గా పేరు పెట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.130, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

81/576- 30వ డివిజన్ లోని రామకృష్ణాపురం, దేవినేని నగర్, GVRనగర్, దావు బుచ్చయ్య కాలనీ మరియు డివిజన్ మొత్తము నందు వీధి పేర్లు లేని విధులకు 1వ లైను మరియు 2వ లైను గా పేర్లు బోర్డులు ఏర్పాటు చేయాలని మరియు వీధి పేర్లు కలిగిన వీధులకు వీధి పేర్లతో బోర్డులను వెంటనే ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.131, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

82/577- 5వ డివిజన్ లోని వంకాయలపాటి శ్యామ సుందర రావు గారు స్థానికంగా నివాసం ఉంటూ అనేక సేవా కార్యక్రమములు నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు ఎంతో సేవ చేసి మన్ననలు గొన్నాడు. కావున స్థానిక ప్రజలు కోరిక మేరకు క్రీస్తురాజపురం పెద్ద బావి ప్రక్క వీధికి **"వంకాయలపాటి శ్యామ సుందరరావు వీధి"** గా నామకరణం చేయవలసినదిగా కోరడమైనది. *(స్థానికుల సంతకాలతో కూడిన పత్రమును జతపరచడమైనది.)*

**<u>శ్రీ అబ్దుల్ అకీబ్ హర్షద్, 54వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.132, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

83/578- 54వ డివిజన్ నందు వించిపేట ఆబోతుల వారి వీధి నందు క్రొత్తగా రామలయమును నిర్మించడం జరిగినది. దానిని "**శ్రీ కోదండ రామస్వామి దేవాలయము**" గా నామకరణము చేసి వున్నారు. సదరు గుడి వీధి లోపల ఉండుట వలన ప్రజలందరికీ తెలుసుకొనుట కష్టముగా వున్నది. కావున, గోవింద స్వామి వీధికి మరియు ఆబోతుల వారి వీధికి మధ్యలో ఒక ఆలయ గుర్తింపు ఆర్చి ద్వారమును నిర్మించుకొనుటకు సదరు ఆలయ చైర్మన్ శ్రీ యలకల చలపతి రావు గారు వారి సొంత ఖర్చులతో నిర్మించుకొనుటకు అనుమతిని కోరుతూ నాకు అభ్యర్ధన పత్రమును యిచ్చినారు. కావున, కమిటీ వారికి ఆర్చి ద్వారమును నిర్మించుకొనుటకు పర్మిషన్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(దీనితో పాటు శ్రీ యలకల చలపతి రావు, చైర్మన్: శ్రీ కోదండ రామస్వామి దేవాలయము" వారి లేఖను జతపరచడమైనది).*

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.133, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

84/579- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 40వ డివిజన్ లో కౌన్సిల్ ఆమోదం పొందిన వీధులకు డోర్ నెంబర్స్ వివరాలతో వీధి బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.134, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

85/580- భారతీనగర్ 2వ రోడ్డుకు ఇప్పటివరకు ఎటువంటి పేరు లేదు. కావున స్థానికుల కోరిక మేరకు "**సురేష్ బొబ్బా రోడ్డు**" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

కాలనీ అభివృద్ధికి మరియు రోడ్డు అభివృద్ధికి సహకరించగలమని సురేష్ గారి సోదరుడు ప్రకాష్ గారు తెలియజేసియున్నారు. కావున అవసరమైన ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచూ స్థానికుల యొక్క సంతకములు చేసిన కాపీని జతపరచుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.135, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

86/581- భారతీనగర్ 2వ రోడ్డు యందున్నటువంటి నగరపాలక సంస్థ పార్కు కి "**బొబ్బా సురేష్ పార్కు**" గా నామకరణం చేయవలసినదిగాను మరియు అందులకు గాను పార్కు అభివృద్ధి నిమిత్తము రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలు) ఇవ్వగలననియు మరియు ఆ తదుపరి పార్కు అభివృద్ధికి Estimates చేసిన తరువాత కొంత మొత్తము ఇవ్వగలననియు మరియు పార్కు అభివృద్ధికి స్థానికులతో కలసి శ్రద్ధ వహించి బాగోగులు చూచుకొనగలననియు వారి సోదరుడు ప్రకాష్ గారు తెలియజేసియున్నారు.

శ్రీ బొబ్బా సురేష్ గారు కాలనీ వాసులు అందరితోను సఖ్యతగా ఉంటూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసినటువంటి వ్యక్తి మరియు అనేక సేవా కార్యక్రమములు చేపట్టినటువంటి వ్యక్తి పేరు, పార్కుకి పెట్టవలసినదిగా వారి సోదరుడు ప్రకాష్ గారు, ఆ ప్రాంత వాసులు కోరియున్నారు. కావున తగు ప్రతిపాదన చేయడమైనది.

ప్రకాష్ గారు ఇచ్చిన స్థానికుల సంతకములు చేసిన లెటర్ కూడా జతపరచుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.136, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

87/582- 5వ డివిజన్ లో తాటిపర్తి మధుసూధన్ రెడ్డి గారు స్థానికంగా 40 సంవత్సరాలు నివాసం ఉంటూ డివిజన్ ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొని సేవ చేసినారు. కావున డివిజన్ ప్రజలు కోరిక మేరకు డోర్ నెం. 54-18-14 To 54-18-12/1 వరకు ఉన్నటువంటి వీధినకు (3వ లైన్ L.I.C కాలనీ) "**తాటిపర్తి మధుసూధన్ రెడ్డి గారి వీధి**" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(స్థానిక ప్రజలు సంతకములతో కూడిన పత్రమును జతపరచడమైనది.)*

**<u>శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.137, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

88/583- 21వ డివిజన్ కృష్ణలంక నందు గత 50సంవత్సరాలుగా నివశించుచున్నారు. కావున స్థానికుల కోరిక మేరకు డోర్ నెం. 41-20-16/19 To 41-10-20 వరకు ఉన్న రోడ్డుకు కల్పనా ప్రింట్ బజార్ లో ఉన్న చిన్న హై స్కూల్ రోడ్డుకు " **గోగు అచ్యుతరావు వీధి** " గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.139, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

89/584- 24వ డివిజన్ సీతారామపురం ఏరియా నందలి డోర్ నెం 33-11-1 నుండి 33-11-10 వరకు గల వీధికి "**పునుగుపాటి సుబ్బారావు వీధి**" గా పేరును నామకరణము చేయవలసినదిగా కోరుచు ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్రరావు, 55వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.140, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

90/585- 55 & 56వ డివిజన్ల మధ్య గల ఎర్రకట్ట ప్రాంతము యందు మాజీ మంత్రివర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు నిర్మించినటువంటి వెలంపల్లి ఫౌండేషన్ రికార్డు లోకి ఎక్కియుండలేదు. అందులో వివాహాది శుభకార్యములు జరుగుతూ ఉంటాయి.

కావున సదరు వెలంపల్లి ఫౌండేషన్ (రేకుల షెడ్) కు "**వెలంపల్లి ఫౌండేషన్**" అని నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

***<u>లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ:</u>***

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.32, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

91/586- నగరంలోని పార్కుల నిర్వహణ సిబ్బంది సరిపడు విధంగా లేకపోవడం వలన ప్రస్తుత సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ పార్కుల విభాగంలో పార్కుల నిర్వహణ కొరకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.33, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

92/587- మాకినేని బసవ పున్నయ్య నగరపాలక సంస్థ క్రీడా స్టేడియం నందు వాకింగ్ ట్రాక్ ని ప్రజా సౌకర్యార్ధం ఏర్పాటు చేయబడినది. వాకింగ్ ట్రాక్ వినియోగ సమయంలో ప్రస్తుతం ఉన్న లైటింగ్ సరిపోవడం లేదని వాకర్స్ అభిప్రాయాలు తెలియజేయుచున్నారు.

కావున స్టేడియం నందు వాకింగ్ ట్రాక్ పూర్తి సౌకర్యవంతంగా వినియోగించుటకు అవసరమైన లైటింగ్ సదుపాయాలు వెంటనే కల్పించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.34, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

93/588- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పని చేస్తూ చెట్టుపై నుండి జారి పడిపోవటం వలన బిరుదుకోట రాము, S/o.గంగరాజు అను ఆప్కాస్ కార్మికుడు తీవ్ర ప్రమాదానికి గురి అయినారు. ఈ ప్రమాదం 17-06-2025న జరిగింది. కార్మికుని ఆప్కాస్ నెంబరు 1001187766. అతను హాస్పటల్ నందు షుమారు రూ.1,00,000/-లు స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ప్రాణాప్రాయం నుండి రక్షించబడినారు. అతను నిరుపేద కుటుంబానికి చెందిన పేద కార్మికుడు. ప్రమాదం జరిగిన సందర్భంలో గౌరవ కమీషనరు గారు, గౌరవ ఉద్యానవన శాఖాధికారి గారు పరామర్శించి హాస్పటల్ లో చేసిన ఖర్చులు మొత్తం నగరపాలక సంస్థ ద్వారా చెల్లించుటకు అంగీకారం తెలియజేసియున్నారు. కానీ నేటివరకు ఆ కార్మికునికి వైద్య ఖర్చులు చెల్లించక పోవడం వలన అప్పులు + వడ్డీ అధికమైన ప్రస్తుతం ఆ కుటుంబం తీవ్ర ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. విధి నిర్వహణలో జరిగిన ప్రమాదం కావున వైద్య ఖర్చులు ఆ కార్మికునికి చెల్లించబడుటకు నగరపాలక సంస్థ అధికారులు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.35, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

94/589- 33వ డివిజన్ లో AKTPM High School ఉన్నత ప్రమాణాలతో రాష్ట్రం లోనే గత మూడు సంవత్సరములుగా Top 10 ర్యాంకులలో ఒక ర్యాంకు సాధిస్తూ ఉన్నది. ఉపాధ్యాయులు అందరూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నారు. కానీ స్కూల్ ఆవరణ లోని గ్రౌండ్ నందు lights లేకపోవడం వలన విద్యార్ధులకు సాయంత్రం వేళ అదనపు తరగతులు నిర్వహించడం కష్టం గా ఉన్నది. కావున School Ground నందు 15 lights ఏర్పాటు చేసి విద్యార్ధులు చక్కగా చదువుకునేలా అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

***<u>రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణాల ప్రత్యేక కమిటీ:</u>***

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.111, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

95/590- 16వ డివిజన్ లోని వి.యం.సి. వారి ఫంక్షన్ హాల్ (కర్మల భవనములో) నెల రోజులలో సుమారు 10 దినములు వివిధ కార్యక్రమములు జరుగుచున్నవి మరియు వర్షా కాలములో వంటలు చేసుకొనుట, భోజనాలు చేయుట, పితృ కార్యక్రమాలు చేసుకొనుటకు ఇబ్బందిగా ఉన్నందున సదరు భవనంపై అదనపు అంతస్తు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

***(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.53, తేది.22-11-2025 నందు వాయిదా వేయడమైనది)***

**<u>శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, గౌ.మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.112, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

96/591- 46వ డివిజన్ పరిధి లోని రాకేశ్ పబ్లిక్ స్కూల్ ఎదురు, శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ ప్రక్క సందు సిండికేట్ బ్యాంక్ కాలనీ 3వ రోడ్డులో కొద్దిపాటి వర్షానికే నీరు నిలిచిపోయి, బురదతో ఆ రోడ్డులో నివసించే కుటుంబాల వారు చాలా ఇబ్బందులు పాడుచున్నారు. అక్కడ కేవలం మట్టి రోడ్డు మాత్రమే ఉన్నందున కొద్దిపాటి వర్షానికే రోడ్లలో గుంతలు ఏర్పడి వాహన రాకకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారనియూ మరియు పాదచారులు కూడా గుంతలో పడి గాయాల పాలగుచున్నారనియూ స్థానిక ప్రజలు తెలియజేసియున్నారు. కావున, స్థానిక ప్రజల యొక్క కోరిక మేరకు సిండికేట్ బ్యాంక్ కాలనీ 3వ రోడ్డుకు CC రోడ్డు నిర్మాణము చేయవలసినదిగా కోరుచూ కౌన్సిల్ లో ప్రతిపాదన ఆమోదించుటకుకావలసిన చర్యలు గైకొనవలసినదిగా కొరటమైనది.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.113, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

97/592- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు K.K – 4 అపార్టుమెంటు నందు ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.114, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

98/593- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు G – బ్లాక్ నుంచి అన్నపూర్ణ బార్ రోడ్డు వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.115, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

99/594- వాంబే కాలనీ 60వ డివిజన్ JnNURM (Excel Plant) అపార్టుమెంట్స్ నందు నూతనంగా లబ్దిదారులకు కేటాయించడం జరిగింది. అపార్టుమెంట్స్ మధ్యలో Dust లేనందున వాటర్ నిలిచిపోవడం జరుగుతుంది. కావున ప్రతి అపార్టుమెంటు మధ్యలో Dust వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.116, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

100/595- వాంబే కాలనీ 60వ డివిజన్ C – బ్లాక్ 1 అపార్టుమెంటు దగ్గర రోడ్డు డౌన్ లో ఉండటం వలన నీరు నిలిచిపోతున్నాయి. కావున, రోడ్డు Height పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.117, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

101/596- వాంబే కాలనీ 60వ డివిజన్ Disney Land నుంచి C – బ్లాక్ Railway track వరకు Walking track నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.118, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

102/597- 26వ డివిజన్ లోని Hindi కాలేజి రోడ్డు పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున Hindi కాలేజీ రోడ్డుకి CC రోడ్డు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.119, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

103/598- 26వ దివిజన్ లోని గోగినేని వారి వీధి పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున, గోగినేని వారి వీధికి సైడు డ్రైను మరియు CC రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.120, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

104/599- 26వ డివిజన్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ రోడ్డుకి పేవర్స్ ఏర్పాటు చేసిన యెడల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కావున, పేవర్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.121, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

105/600- 26వ డివిజన్ లోని బుల్లెమ్మ వారి వీధి గుంటలు పడి పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున, బుల్లెమ్మ వారి వీధికి CC రోడ్డు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.122, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

106/601- ఫకీర్ గూడెం నుండి పటమటలంక ను కలుపుతూ నేషనల్ హై వే రోడ్డుకి ఉన్న అండర్ పాస్ రోడ్డు దెబ్బ తిన్నది. దానిని ప్రజల అసౌకర్యం నివారణకు అండర్ పాస్ కి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.123, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

107/602- 22వ డివిజన్ లోని దోభిఖానా లోని రజక సోదరులు వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తారు. వారి వృత్తి కోసం గతంలో షెడ్డు ఉంది. అది శిథిలావస్థలోనే ఉండటం జరిగింది. వారి వృత్తి కోసం నూతనంగా షెడ్డు ఏర్పాటు చేయడం కోసం ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.124, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

108/603- 22వ డివిజన్ లోని సత్యం గారి హెూటల్ సెంటర్ లోని బియ్యం కొట్ల బజార్ బాగా రోడ్డు పల్లంగా ఉండటం మరియు రోడ్డు గుంతలు పడటం వలన వర్షం నీరు రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, నూతన CC రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.125, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

109/604- 22వ డివిజన్ లోని పోస్ట్ ఆఫీస్ రోడ్డులో వర్షం వచ్చినపుడు బాగా రోడ్డు ఎత్తు తక్కువ ఉండటం వలన నీరు ఇళ్ళ లోనికి వెళ్ళడం మరియు ప్రతిరోజు డ్రైనేజీ పొంగి పొర్లడం జరుగుతుంది. కావున, తక్షణమే నూతన CC రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.126, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

110/605- 7వ డివిజన్ లో శిఖామణి సెంటర్ లో ఉడుముల రామారావు వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మించి చాలా సంవత్సరాలు అయింది. కావున, రోడ్డు ఎత్తు పెంచి కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.127, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

111/606- 7వ డివిజన్ లో నెహ్రూ నగర్ లో అంబేద్కర్ వీధిలో చాలా సంవత్సరాల క్రింద సిమెంట్ రోడ్డు నిర్మించారు. కావున కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.128, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

112/607- 7వ డివిజన్ లోని నెహ్రూ నగర్ మరియు బాడవ పేట మధ్య ఉన్న సిమెంట్ రోడ్డు చాలా సంవత్సరాల క్రింద నిర్మించారు. కావున కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.129, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

113/608- 64వ డివిజన్ పాత కుందా వారి కండ్రికలో గల పోలవరం కాలువకు వెళ్ళే మట్టి రోడ్డుకు BT రోడ్డు వేయవలసినదిగా అక్కడ స్థానిక ప్రజలు సంబంధిత సమస్యను నా దృష్టికి తెచ్చియున్నారు. కావున అదే రోడ్డు నుండి గువాల గట్టు రెవెన్యూ పరిధిలో గల జగనన్న ఇళ్ళ కాలనీ నివాసిత ప్రజలు కూడా ఇదే సమస్యను నా దృష్టికి తెచ్చి యున్నారు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరియు రవాణా వాహనాల రాకపోకలకు రోడ్డు గుంతలు పది స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే విషయాన్ని నేను స్వయంగా పరిశీలించడం

జరిగింది. ఈ సమస్య యొక్క పరిష్కార మార్గంగా తారు రోడ్డును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(స్థానిక ప్రజల యొక్క సంతకాల లేఖను జతపరచడమైనది)*

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.130, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

114/609- కుమ్మరి బజారు Union Bank ప్రక్క సందు నుండి గంగానమ్మ గుడి రోడ్డు చివరి వరకు ఉన్న రోడ్డు శిధిలం కావడం వలన పునర్నిర్మాణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.131, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

115/610- మాచవరం TMR & CMC School లో శ్లాబ్ నుంచి నీరు కారడం వలన కిటికీలకు సం సైడ్లు ఏర్పాటు చెస్, శ్లాబ్ మరమ్మత్తులు మరియు స్కూల్ కు పెయింట్లు వేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.132, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

116/611- శ్రీలంక కొండ పైన 4 క్రాస్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ తో సహా నిర్మించాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.133, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

117/612- మాచవరం యారం వారి వీధిలో గల 24వ సచివాలయమునకు వెళ్ళు మెట్ల మార్గం శిధిలావస్థకు చేరడం వలన ఆ మెట్ల మార్గమును నిర్మూలించి Ramp ను నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.134, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

118/613- 24వ డివిజన్ లోని MEE SEVA బిల్డింగ్ ను గతంలో కమ్యూనిటీ హాల్ గా ఆమోదించడం జరిగినది. కావున, వీలైనంత త్వరగా కమ్యూనిటీ హాల్ గా ఆధునీకరించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.136, తేదీ.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

119/614- 33వ డివిజన్ చిన్న సందులు ఎక్కువగా వున్నవి. ఈ వీధుల్లో బైకుల మీద Speed గా వెళ్ళడం పిల్లలకు Accident లు అవుతున్నాయి. కావున ప్రతి వీధిలో Speed Breakers (BT) తో వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు  ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.137, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

120/615- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డు అవుట్ ఫాల్ డ్రెయిన్ పై నుండి మురుగునీరు పొంగి పొర్లి పోతున్నాయి.

ఆ మురుగునీరు ప్రక్కన ఉన్న ఖాళీ స్థలము లోకి మురుగునీరు ప్రవహిస్తున్నది. అవుత ఫాల్ డ్రెయిన్ ఎత్తు పెంచగలరు మరియు మురికినీరు వలన దోమలు పెరుగుతున్నాయి. వెంటనే అవుత ఫాల్ డ్రెయిన్ ఎత్తు పెంచగలరని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు,, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.138, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

121/616- విజయవాడ నగరంలో పశ్చిమ నియోజకవర్గం లేబర్ కాలనీ వద్ద నిర్మాణములో ఉన్న స్టేడియం ను త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.139, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

122/617- 26వ డివిజన్ లోని ఆంధ్రాబ్యాంక్ రోడ్డు పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున ఆంధ్రాబ్యాంక్ వీధికి సి.సి రోడ్డు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.140, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

123/618- 26వ డివిజన్ లోని పాత ఎంప్లాయిమెంట్ వీధి రోడ్డు పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున పాత ఎంప్లాయిమెంట్ వీధికి సి.సి రోడ్డు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.141, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

124/619- 26వ డివిజన్ లోని పోతినేని వారి వీధి రోడ్డు పాడైపోవటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కావున పోతినేని వారి వీధికి సి.సి రోడ్డు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

***మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ:***

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.27, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

125/620- మాకినేని బసవ పున్నయ్య నగరపాలక సంస్థ క్రీడా స్టేడియం గ్రౌండ్ నందు వర్షం నీరు నిల్వ ఉండి క్రీడా సదుపాయాలకి తీవ్ర ఆటంకాలు ఏర్పడుచున్నవి.

కావున, స్టేడియం నందు వర్షం నీరు నిల్వ లేకుండా నివారించుటకు స్టేడియం నందు ఉన్న డ్రైనేజీ సదుపాయాలు మెరుగు పరచాలని మరియు గ్రౌండ్ నందు ఎర్రమట్టితో మెరక చేసి వర్షం నీరు నిల్వ లేకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.28, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

126/621- 7వ డివిజన్ లోని శిఖామణి సెంటర్ లో ఉడుమల రామారావు వీధి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి చాలా సంవత్సరాలు అయినది. కావున డ్రైనేజీ పొంగినప్పుడు మరియు వర్షం కురిసినప్పుడు నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి అనారోగ్యంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.29, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

127/622- 7వ డివిజన్ లోని శిఖామణి సెంటర్ లో ఉడుమల రామారావు వీధి లో వాటర్ పైపు లైను వేసి చాలా సంవత్సరాలు అయినది. కావున కొత్తగా వాటర్ పైపు లైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.30, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

128/623- పడవుల రేవు నుండి దేవినేని నగర్ కు వెళ్ళు కొండ మార్గమునకు UGD నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.31, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

129/624- పడవుల రేవు నుండి బెత్లెహెం నగర్ వెళ్ళు UGD లైన్ పైపులు చిన్నవి అవ్వడం వల్ల తరచూ UGD సమస్య ఉత్పన్నం అవుతుంది. కనుక, UGD పైపు లైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.32, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

130/625- బెత్లెహెం నగర్ నుండి దేవినేని నగర్ కు ఉన్న UGD లైన్ పెద్ద పైపులతో పునర్నిర్మాణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.33, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

131/626- 33వ డివిజన్ లో అమృత్ పథకం ద్వారా చాలా ఇళ్ళకు మంచినీటి కనెక్షన్స్ ఇవ్వలేదు. దానివలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారుల సమన్వయ లోపం వలన అమృత్ డిపార్టుమెంటు మరియు వాటర్ వర్క్స్ వాళ్ళు ప్రజలకు మంచినీరు అందించలేకపోతున్నారు. రాబోయే వేసవికాలం ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటుంది.

కావున యుద్ధ ప్రాతిపదికలో రెండు విభాగాల వారు సమన్వయంతో ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్స్ ఇవ్వడం మరియు చాలా చోట్ల water leakage అవ్వడం వంటి వాటిని అరికట్టాలని పనులు వెంటనే ప్రారంభించాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.34, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

132/627- 9వ డివిజన్ లోని కృష్ణవేణి స్కూల్ రోడ్డు, చెన్నుపాటి శేషగిరి రావు రోడ్డు లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మెయిన్ ట్రంక్ లైను అప్పటికి 5 సార్లు తాత్కాలికంగా బాగు చేయడం జరిగింది. 1997 లో వేసిన లైను బాగా దెబ్బ తినడం వలన మరియు హెవీ ట్రాఫిక్ వలన రోడ్డు తరచు కుంగిపోయి ఇబ్బందులు కలుగుతున్నవి. 19, 8, 9 డివిజన్ లకు సంబంధించిన డ్రైనేజీ నీరు పారుతున్నది. తరచూ కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త ట్రంక్ లైనుగా మార్చవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.35, తేది.07-02-2026 నందు ఆమోదించుచు, కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

133/628- ఇందిరాగాంధీ స్టేడియం గ్రౌండ్ నందు వర్షం నీరు నిల్వ ఉండకుండా నివారించుటకు తగిన నిర్దిష్ట చర్యలు వెంటనే చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు,
ఫ్లోర్ లీడర్ గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda –U/s. 88(J) for the Council Meeting Dt.18-02-2026.**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన :**

134/629- గతంలో ADH Section lo ఇంజనీరింగ్ సెక్షన్ కలిసి ఉండేవి. తద్వారా పార్కుల అభివృద్ధి సకాలంలో జరిగేది. కానీ ఈ మధ్య కాలంలో ఇంజనీరింగ్ – పార్క్స్ సపరేట్ చేయటం వలన గ్రీనరీ అభివృద్ధి కుంటు పడింది. అలాగే O&M (Operation and Maintenance) కాంట్రాక్టర్లు కూడా చాలా ఇబ్బందిగా బాధ పడుతున్నారు. కావున GVMC, ADCL Corporation (కార్పొరేషన్) లాగా ఇక్కడ కూడా DDH గారి Control లో EE, Dy.EE, AE లను కలిపినట్లయితే పూర్తి స్థాయిలో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

135/630- 7వ డివిజన్ కొండపై నుండి వచ్చిన నీరు వలన 8వ డివిజన్ లో గల రఘురామ్ స్ట్రీట్, మదర్ థెరిస్సా జంక్షన్, లలితా జ్యూవలరీ రోడ్ మునిగిపోవుచున్నవి. దీనివలన ప్రజలు వాహన చోదకులు, నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. కావున, BSRK స్కూలు రోడ్డు నుండి కళానికేతన్ వరకు సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

136/631- 8వ డివిజన్ లో Trust Hopistal రోడ్డు నందు రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ , 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

137/632- 9వ డివిజన్ లోని స్క్యూ బ్రిడ్జి వద్ద సర్వీసు రోడ్డులో నుంచి బ్రిడ్జి మీదకు ఎక్కుటకు మెట్లు కలవు. అవి పగిలిపోయి వాడుటకు వీలుగా లేవు. కావున మెట్లు బాగు చేయించి రైలింగ్ ఏర్పాటు చేస్తే కాలి నడకన వెళ్ళే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కావున చేయించగలరని ప్రతిపాదించుచున్నాను.

138/633- 9వ డివిజన్ లోని చేపల మార్కెట్ దగ్గర నుంచి జాస్తి వారి వీధి వరకు గల కాలువ కట్ట రోడ్డు నడవటానికి వీలుగా లేదు. కొత్తగా మంచినీటి పైపు లైను పనులు చేసిన కారణంగా అధ్వాన్నంగా తయారైనది. కావున, కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

139/634- 9వ డివిజన్ లోని మసీదు రోడ్డు నుంచి స్క్యూ బ్రిడ్జి వరకు గల కాలువ కట్ట రోడ్డు అధ్వాన్నంగా ఉంది. కావున, కొత్త రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

140/635- రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :**

141/636- 48వ డివిజన్ పరిధిలో ఆళ్ళ నాగయ్య వీధిలో పాత బావిని నిర్మూలించి G+1 బిల్డింగ్ నిర్మించారు. దానికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం లేదు. మరియు డివిజన్ పరిధిలో 7 వర్కులు పెట్టడం జరిగింది. ఆ వర్కులకు ఆమోదం ఇవ్వడం లేదు. ఆయా వర్కులలో బ్రహ్మం గారి మఠము కొండ ప్రాంత మరమ్మత్తుల వర్కు కూడా ఉన్నది. ఆ మార్గములో నిత్యం 4,000 మంది ప్రజలు నడక దారి సాగిస్తున్నారు. ఆ మార్గం బాగా పాడైపోయినది. దానికి మరమ్మత్తులు చేయించమని ఎన్ని సార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవటంలేదు. అంతకు ముందు ఆమోదము పొందిన వర్కులు కొంతమంది కాంట్రాక్టర్లు పనులు మొదలుపెట్టడం లేదు. కావున, తక్షణమే సమస్యలను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

142/637- 52వ డివిజన్ లోని ఉప్పర వాగు నందు కార్పోరేషన్ వారికి సంబంధించి 600 చ.గ. ల స్థలం కలదు. ఆ స్థలం కొండపై నివసించే ప్రజలు వారి వారి వాహనములను కింద అందరి ఇళ్ళ ముందు రోడ్డుకు అడ్డంగా పెట్టి వెళ్ళిపోవడం వలన అందరికీ ఇబ్బంది అవుతుంది. కావున, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలమును పార్కింగ్ గా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

143/638- 52వ డివిజన్ మల్లిఖార్జున పేట లోని తేలువల్లి కొట్టు వద్ద కార్పోరేషన్ కి సంబంధించి 800 చ. గ. ల స్థలం ఉన్నది. దానిని ప్రజలకు ఉపయోగపడే విధంగా మరియు పిల్లలకు, వృద్ధులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఆ స్థలము పార్కుగా తీర్చి దిద్ది మంచి మొక్కలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

144/639- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని VMC స్కూల్స్ పై VMC హక్కులు తిరిగి మరల పొందే విధంగా స్కూల్స్ VMC ఆధీనంలోనే ఉండే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

145/640- 34వ డివిజన్ ఎర్రకట్ట ఖుద్దూస్ నగర్ దగ్గర గల విజయవాడ నగరపాలక సంస్థ పార్కునకు మాజీ ముఖ్యమంత్రివర్యులు, పేద ప్రజల ఆశా జ్యోతి, ఆరోగ్యశ్రీ ప్రదాత అయిన స్వర్గీయ **“డా. Y.S. రాజశేఖర రెడ్డి నగరపాలక సంస్థ ఉద్యానవనము”** గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :**

146/641- 44వ డివిజన్ లో 9 సమాఖ్యలు 300 SHGS మరియు 3000 మంది సంఘ సభ్యులు ఉన్నారు. సంఘ సభ్యులు మరియు SLF మీటింగ్స్ ప్రతి రోజు నిర్వహించుటకు డివిజన్ లో సరి అయిన మీటింగ్ హాల్స్ గానీ, ప్లేస్ గానీ లేనందువలన రోడ్ల మీద సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది మరియు SHG సభ్యులైనటువంటి మహిళలకు కూడా సరియైన సదుపాయాలు లేవు. గతంలో కూడా రెండుసార్లు ఈ విషయం గురించి కౌన్సిల్ లో పెట్టినా పరిష్కారం కాలేదు. కావున, 44వ డివిజన్ లో SHG మరియు SLF సమావేశాలు నిర్వహించడానికి మీటింగ్ హాల్ నిర్మించగలరని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

147/642- 44వ డివిజన్ లో ఉన్నటువంటి స్టేడియం కేవలం క్రీడలకు మరియు వాకింగ్ కాకుండా వివిధ రకాలు అయిన కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా స్థానికంగా ఉన్నటువంటి వృద్ధులు మరియు చిన్న పిల్లలు స్టేడియం వినియోగించడానికి ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. కావున స్టేడియమును క్రీడలకు మరియు వాకింగ్ కి తప్ప మిగతా ఎటువంటి వాటికి కూడా పర్మిషన్స్ లేకుండా మున్సిపల్ కమీషనర్ వారు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

148/643- బట్టిపాటి శివ – సంధ్యారాణి గారు గతంలో 29వ డివిజన్ కు కార్పొరేటర్ గా చేసి ఆ డివిజన్ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేసి గత సంవత్సరం అనారోగ్య కారణం వల్ల కాలం చెల్లిన బట్టిపాటి శివ జ్ఞాపకార్ధం వారి సేవలకు గాను ప్రస్తుతం 45వ డివిజన్ రోటరీ నగర్ లో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు “**శ్రీ బట్టిపాటి శివ – సంధ్యారాణి కమ్యూనిటీ హాలు**” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి పుప్పాల నరస కుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

149/644- నగరంలో టెండర్లకి పర్మిషన్లు లేకుండా వందలాదిగా Advertisement Hordings లు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఇలా పర్మిషన్ లేకుండా బోర్డులు ఏర్పాటు చేయడం వలన నగరపాలక సంస్థకు అపార నష్టం జరుగుతుంది. అలాగే 21వ డివిజన్ (అంబేద్కర్ పార్కు) లో పర్మిషన్ లేకుండా 80 బోర్డులు పెట్టియున్నారు. అంతేకాకుండా కృష్ణా వారధి దగ్గర ఇలా నగరంలో పలుచోట్ల ఉన్నవి. అలాగే రాజీవ్ గాంధి పార్కు వద్ద మరియు బస్టాండ్ ఎదురుగా

E3 ఫుడ్ కోర్టు వద్ద కూడా పెట్టడం జరిగినది. కావున కార్పొరేషన్ కు లక్షల్లో బకాయిలు ఉన్నవి. దీనివల్ల నగరపాలక సంస్థకు నష్టం జరుగుతుంది. వీటిమీద త్వరగా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

150/645- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్ కాంట్రాక్టు కార్మికులకు మరియు NMR టైమ్ స్కేల్ కార్మికులు ఉద్యోగ పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

151/646- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ తదితర విభాగాలలో క్లాప్ ఆటో డ్రైవర్లుగా పని చేయుచున్న వారికి కనీస వేతనం అమలు చేయాలని EPF 13% +ESI 3.25% అమలు జరుపుచూ ఇన్సూరెన్స్ సౌలభ్యం, పండుగ సెలవు దినాలు క్రమ పద్ధతిలో అమలు జరుగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

152/647- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్, కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తూ చనిపోయిన కార్మికుల మరియు రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాలకు జీవనోపాధి కల్పన కొరకు ఆయా కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తూ వారికి ఆప్కాస్ కార్మికులుగా నియమించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

153/648- విజయవాడ నగరంలో వాతావరణం పొల్యూషన్ (కాలుష్యం) నియంత్రణ చర్యలు నిర్దిష్టంగా అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

154/649- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్, కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విధులలో కొనసాగిస్తున్న కాలంలో మరణిస్తున్న కార్మికులకు చెల్లించవలసిన ఎక్స్ గ్రేషియా సకాలంలో చెల్లించబడకపోవడం వలన ఆయా కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న కాలంలో మరణించిన కార్మికులకు చెల్లించవలసిన ఎక్స్ గ్రేషియా సకాలంలో సకాలంలో చెల్లించబడునట్లు అధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

155/650- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, హెల్త్, PH వర్కర్లు మరియు వివిధ విభాగాలలో పని చేయుచున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారానికై ది.25-06-2025 నుండి 22-07-2025 వరకు మధ్యకాలంలో STRIKE (ఆందోళన) కార్యక్రమం నిర్వహించడమైనది. ఆ విధంగా STRIKE కార్యక్రమం లో పాల్గొన్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం.G.O.Rt.No.37 MA&UD 'D' డిపార్టుమెంటు, తేది.10-02-2026 ప్రకారం వేతనంతో కూడిన సెలవు దినంగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినది.

కావున సదరు G.O. ను నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు రికార్డు చేసి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

156/651- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్, డ్రైనేజీ సిల్టు తొలగింపు, కరోనా, వరదలు వంటి ప్రకృతి విపత్కర పరిస్థితులు, దసరా, భవానీ దీక్షల విరమణ, కార్మికులు సమ్మె చేయు సందర్భముగా అత్యవసర సేవలు చేయు సందర్భం వంటి సమయాలలో పబ్లిక్ శానిటేషన్ కాంట్రాక్టు తాత్కాలిక కార్మికులుగా గత 4 సంవత్సరాల నుండి విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా పని చేయుచూ జీవనోపాధి పొందుచూ కార్మికులు పని చేయుచున్నారు.

ఆ కార్మికులు నగరపాలక సంస్థ ద్వారా ఉపాధి కల్పించని సమయంలో కూడా నగరపాలక సంస్థ ద్వారా ఉపాధి కల్పించబడుట జరుగుతుందని అభిప్రాయంతో విజయవాడ నగరపాలక సంస్థ నందు UCD విభాగం ద్వారా వివిధ ద్వాక్వా గ్రూపులుగా తమ పేర్లు నమోదు చేయబడి జీవనోపాధి కొరకు కొనసాగుచున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థకు అత్యవసర సమయంలో మరియు ప్రాణాప్రాయ విపత్కర సమయం వచ్చినపుడు కూడా తమ ప్రాణాలను త్యజించి నగరపాలక సంస్థకు సేవలు అందిస్తూ జీవనోపాధి కొరకు ఎదురు చూస్తున్న కార్మికుల పేర్లు ఈ ప్రతిపాదన లేఖ ద్వారా జతపరచడమైనది. వారు నగరపాలక సంస్థ పబ్లిక్ గ్రీవెన్స్ Rc.F1-108633/2024(3) ఫిర్యాదు నెం.NTR-20240921115, Dt.21-9-2024 ద్వారా అనేక అర్జీలు పెట్టి యున్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించుటకు విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా ఆప్కాస్ కార్మికులుగా నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

157/652- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలలు, హై స్కూల్స్ నందు ఆయాగా, వాచ్ మెన్ గా, అటెండర్లు గా గత 20 సంవత్సరాల నుండి పని చేయుచున్న పార్టు టైమ్, ఫుల్ టైమ్, కంటింజెంటు కార్మికుల నెల వేతనాలు కేవలం రూ.4,000/-లుగా మరికొందరికి రూ.6,000/-లుగా చెల్లించబడుచున్నవి. కానీ ఆ నెల వేతనంతో నేటి మార్కెట్ లో జీవన వినియోగ వస్తువులు, సరుకులు కొనుట అసాధ్యం. కావున జీవన వ్యయాలను పరిశీలించి నేటి మార్కెట్ లో జీవన వినియోగ వస్తువులు, సరుకుల రేట్ల సరళిని పరిశీలించి ఫుల్ టైమ్, పార్టు టైమ్, కంటింజెంటు కార్మికుల నెల వేతనం సవరించి అమలు జరుపుచూ ప్రత్యేక ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

158/653- 16వ డివిజన్ లోని ఫీడర్ రోడ్డు నుంచి గుమ్మళ్ళ లక్ష్మణ రావు గారి ప్లాట్లు వరకు ఉన్న BT రోడ్డు పూర్తిగా పాడైపోయినందున (మహితా పబ్లిక్ స్కూల్ రోడ్డు) సదరు రోడ్డు స్వచ్ఛ భారత్ రోడ్డుగా ఉన్నందున CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

159/654- సృజనా సొసైటీ (రిజిస్టర్ నెం.522/2005) వారు HIV ఎయిడ్స్ రోగుల బాగోగుల కోసం ఆంధ్రప్రదేశ్ నలుమూలల అనేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎయిడ్స్ నివారణకు అనేక మెడికల్ క్యాంప్ లు నిర్వహించి ప్రజలను చైతన్య పరచుచున్నారు.

గత 25 సం.లుగా ప్రభుత్వ అనుబంధ సంస్థలతో కలసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినారు.

ఈ సంస్థ వారు లాభాపేక్ష లేకుండా గుణదల నందు గల సర్వే నెం.173/5A సొంత స్థలంలో సొంత నిధులతో రోగుల కోసం ఆసుపత్రి (సమావేశ స్థానం & మద్ధతు కేంద్రం) నిర్మాణం చేయుటకు నిర్ణయించినారు.

సదరు స్థలమునకు VLT కార్పోరేషన్ వారు వేసియున్నారు. కావున ఈ సంస్థపై దయతలచి వారు నిర్మించ దలచిన స్థలమునకు VLT ని తొలగించి మరియు సదరు నిర్మాణమునకు ప్లాన్ నకు ఫీజులు రాయితీలు ఇవ్వవలసినదిగా ప్రార్థించుచున్నాను.
(వీరి యొక్క రిప్రజెంటేషన్ జత పరచుచున్నాను)

**<u>ది.18-02-2026 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

160/655- వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు 2024-25 సంవత్సరమునకు గాను విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.27.00 కోట్లు మరియు 2023-24 గాను విజయవాడ నగరములో Ambient Air Quality best

performance City గా గుర్తించి ప్రోత్సాహక గ్రాంట్ గా 15వ ఆర్థిక సంఘము నిధుల నుండి రూ.5.28కోట్లు మంజూరు చేయుచు Roc.No.1175034/2020/B3,Proceedings of the Commissioner & Director of Municipal Administration, Government of Andhra Pradesh వారి లేఖ నందు ది:24-01-2026 మొత్తము **రూ.32.28 కోట్లు** విడుదల కాబడినవి.

పిదప Roc. No.1175034/2020/B3, Proceedings of the Commissioner & Director of Municipal Administration, Government of Andhra Pradesh వారి లేఖ నందు ది:02-02-2026 వారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు ఆలస్యం అయినందున (రెగ్యులర్ గ్రాంట్ & ప్రోత్సాహక గ్రాంట్ పై జరిమానా వడ్డీ) **Rs.0.2257 కోట్లు** (22.57 లక్షలు) అదనంగా విడుదల కాబడినవి.

కావున మిలియన్ ప్లస్ సిటీ అయిన విజయవాడ నగర పాలక సంస్థకు, 2024-25 నందు వాతావరణములోని గాలి నాణ్యతా ప్రమాణములు పెంపొందించుటకు 15వ ఆర్థిక సంఘము నిధులు విజయవాడ నగర పాలక సంస్థ వారికి రూ.32.28 కోట్లు (ప్రోత్సాహక గ్రాంట్ తో కలిపి) మరియు రూ.0.2257 కోట్లు (రెగ్యులర్ గ్రాంట్ & ప్రోత్సాహక గ్రాంట్ పై జరిమానా వడ్డీ) వెరసి **రూ.32.50 కోట్లు** నిధులతో పనులు చేపట్ట వలసినదిగా తెలియజేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P) పరిపాలన మంజూరు నిమిత్తము ENC (PH) గారి ద్వారా కమీషనరు & డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సమర్పించవలసియున్నది.

కావున, పైన తెలిపిన ప్రతిపాదనలు ఈ క్రింది విధము గా కౌన్సిల్ వారి ముందుంచడమైనది:

| **List of Proposed works under 15th Finance Commission Grant for FY 2024-25** | | | | | |
|---|---|---|---|---|---|
| **S. No.** | **Indication Code** | **Name of the Work** | **Length (In mts)** | **Width (In mts)** | **Estimate Amount (Rs in Lakhs)** |
| **END TO END ROADS** | | | | | |
| **Works Division I** | | | | | |
| 1 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process and paver blocks for Yerrakatta Road from Railway Flyover to Tunnel in circle-1. | 1000.00 | 15.00 | 198.00 |
| 2 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process for Madasu Ramarao street from Ambedkar Road to Joji Nagar Donka road in 45th divisions of Circle-1. | 570.00 | 8.00 | 90.00 |
| 3 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process and pavers to the Vasavikalyanamandpam road in 41st division of Circle-1. | 550.00 | 5.00 | 60.00 |
| 4 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process from post office to BSNL office on the Market Road in 37 division of Circle-1. | 120.00 | 12.00 | 39.00 |
| 5 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process From Vinayaka Temple toTanguturi statue in 37 division of Circle-1 Area. | 880.00 | 10.00 | 138.00 |
| 6 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process From Vinayaka Temple to Prakasam barrage in 37 division of Circle-1 Area. | 1440.00 | 10.30 | 112.00 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process to Bus route from HB Colony Main Road to Venkateswara Foundry Road in 42nd division of circle-I. | 250.00 | 8.50 | 48.00 |
| 8 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process to UPHC road from HB Colony Main Road to Venkateswara Foundry Road in 42nd division of circle-I. | 270.00 | 14.50 | 66.00 |
| 9 | RD 1.2 | Providing Dust Free BT Renewal Road with Hot mix process from Vidyanjali school to Foreman bungalow in 55th division of circle-1 area. | 180.00 | 7.50 | 49.00 |
| | | **Sub Total** | | | **800.00** |
| | | **Works Division II** | | | |
| 10 | RD 1.2 | Providing Dust free road with BT Renewal to IRR In between Gunadala Road junction to 1st flyover. in circle-2 Area | 2000.00 | 9.00 | 400.00 |
| 11 | RD 1.2 | Providing Dust free roads with BT Renewal to IRR In between 1st flyover to Ramavarpadu Ring in circle-2 Area. | 1900.00 | 9.00 | 380.00 |
| | | **Sub Total** | | | **780.00** |
| | | **Works Division III** | | | |
| 12 | RD 1.2 | Providing BT Road with hot mix process to Christurajpuram Main Road in Works Division - 3. | 2700.00 | 15.00 | 243.00 |
| 13 | RD 1.2 | Providing BT Road with hot mix process and Paver blocks to Dental College Road and Kalapalavari Veedhi in Works Division - 3. | 950.00 | 14.00 | 160.00 |
| 14 | RD 1.2 | Providing BT Road with hot mix process and Paver blocks to Bharathi Nagar Main Road in Works Division - 3. | 650.00 | 14.00 | 110.00 |
| 15 | RD 1.2 | Providing CC Road to balance width and pavers to Fun time road from Guru Nanak Colony to Panatakaluva road in 10th Division | 690.00 | 3.50 both sides | 192.00 |
| 16 | RD 1.2 | Providing BT Road with hot mix process from Darsi peta Junction to Fish Market Road in 14th division Works Division - 3. | 650.00 | 8.00 | 80.00 |
| | | **Sub Total** | | | **785.00** |
| | | **Roads Grand Total** | | | **2365.00** |
| | | **GREENERY - PARKS** | | | |
| | | **CIRCLE-I** | | | |
| 1 | RD 2.1 | Providing block plantation & path ways in Mahatma Gandhi Park in Circle-I area | 45.00 | 45.00 | 50.00 |
| 2 | RD 2.1 | Providing block plantation & path ways in Labour Colony Park in Circle-I area. | 65.00 | 12.00 | 35.00 |
| | | **CIRCLE-II** | | | |
| 3 | RD 2.1 | Development of park, greenery and path ways etc., with construction of compound wall for protection at vacant site Radha Nagar opp. Gym Park at ward no.63 in Circle-II area. | 70.00 | 30.00 | 46.00 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4 | RD 2.1 | Development of park, greenery and path ways etc., with construction of compound wall and ground rising for vacant site beside Rajeev Nagar UDA colony water tank, 63rd division in circle-2 area. | 80.00 | 30.00 | 64.00 |
| 5 | RD 2.1 | Providing block plantation & Greenery in Ryves canal bund from Alluri Seetharamaraju bridge to Madhura Nagar Brts bridge in Circle-II area | 1200.00 | 15.00 | 51.83 |
| | | **CIRCLE-III** | | | |
| 6 | RD 2.2 | Providing Vertical Garden to Benz Circle new flyover pillars from A1 to P6 in Circle-III area | 60.55 | 4.50 | 42.00 |
| 7 | RD 2.2 | Providing Vertical Garden to Benz Circle new flyover pillars from P28 to P35 in Circle-III area | 69.20 | 4.50 | 48.00 |
| 8 | RD 2.2 | Development of Greenery along retaining wall (Reach-2) in Circle-3 area | 200.00 | 15.00 | 50.00 |
| | | **Sub Total** | | | **386.83** |
| **DUST FREE ROADS - MACHINERY** | | | | | |
| 1 | RD 1.2 | Supply & Delivery of Infrared Recycling Pothole & Road Repairing Mobile Machine for executing patch works wherever required within the limits of Vijayawada Municipal Corporation | 1 No. | | 148.74 |
| 2 | RD 1.1 | Supply, delivery and Fixing of Manhole Desilting Machines for Removing silt in Circle 1,2 and 3 areas with 12 Months Maintenance in VMC. | 12 Nos. | | 350.00 |
| | | **Sub Total** | | | **498.74** |
| | | **GRAND TOTAL** | | | **3250.57** |

కావున పైన తెలిపిన విధముగా పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు (A.D.P) పరిపాలన మంజూరు నిమిత్తము ENC (PH) గారి ద్వారా, కమీషనరు & డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సమర్పించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-101682/2021)

161/656- విజయవాడ నగరపాలక సంస్థ, వర్క్స్ డివిజన్-3 పరిధిలోని 9వ డివిజన్ (తూర్పు నియోజక వర్గం) లో ప్రస్తుతం ఉన్న UGD ట్రంక్ లైన్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించటమైనది, ఈ ట్రంక్ లైన్ 2000 సంవత్సరానికి ముందు వేయబడింది. ఈ పైప్‌లైన్ వివిధ ప్రదేశాలలో తీవ్రంగా దెబ్బతిన్నట్లు మరియు విరిగిపోయిందని గుర్తించటమైనది. ఈ UGD పైప్‌లైన్ 15 నుండి 18 అడుగుల లోతులో ఉంది. పటమట మరియు పటమట లంక ప్రాంతాలకు ప్రధానమైన ఈ ట్రంక్ లైన్ మురుగు నీటిని తీసుకువెళుతుంది. ఈ పైప్‌లైన్ నేరుగా DP స్టేషన్‌కు అనుసంధానించబడి ఉంది. ఈ పైప్ లైన్ కు తరచుగా మరమ్మతులుచేయడం వలన మురుగునీరు స్వేచ్ఛగా ప్రవహించడానికి మరియు వాహనాల కదలికకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. DP స్టేషన్ కు మురుగునీరు స్వేచ్ఛగా ప్రవహించడానికి పాత 600mm dia ఆర్.సి.సి పైప్ లైన్ స్థానములో కొత్త లైన్ వేయవలసి ఉన్నది. పైప్ లైన్ బ్లాక్‌లను మరమ్మతు చేయడానికి అనవసరమైన ఖర్చును నివారించడానికి పాత లైన్ స్థానంలో కొత్త లైను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి పైప్ లైన్ మార్చవలసిందిగా ఆదేశించడమైనది. వారి ఆదేశాల మేరకు, పటమట లంక DP స్టేషన్

నుండి 9వ డివిజన్ లోని D మార్ట్ ఎదురుగా ఉన్న దెబ్బతిన్న పాత లైన్ స్థానంలో కొత్త ట్రంక్ లైన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటమట లంక DP స్టేషన్ నుంచి D Mart వరకు 350 మీటర్ల 600 mm dia UGD Trunk లైన్ వేయడానికి అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Div.No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 9 | Providing 600mm Dia DI UGD Trunk Line from DMart to Patamata Lanka DP Station in 9th division (Reach.II). | 176.00 |
| | | **Total** | **176.00** |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ.1,76,000,00/-లతో విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకుమరియు e-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4/100026/2026)

162/657- విజయవాడ నగరపాలక సంస్థ, వర్క్స్ డివిజన్-3 పరిధిలోని 9వ డివిజన్ (తూర్పు నియోజక వర్గం) లో ప్రస్తుతం ప్రస్తుతం ఉన్న UGD ట్రంక్ లైన్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించటమైనది, ఈ ట్రంక్ లైన్ 2000 సంవత్సరానికి ముందు వేయబడింది. ఈ పైప్‌లైన్ వివిధ ప్రదేశాలలో తీవ్రంగా దెబ్బతిన్నట్లు మరియు విరిగిపోయిందని గుర్తించటమైనది. ఈ UGD పైప్‌లైన్ 15 నుండి 18 అడుగుల లోతులో ఉంది. పటమట మరియు పటమట లంక ప్రాంతాలకు ప్రధానమైన ఈ ట్రంక్ లైన్ మురుగు నీటిని తీసుకువెళుతుంది. ఈ పైప్ లైన్ నేరుగా DP స్టేషన్ కు అనుసంధానించబడి ఉంది. ఈ పైప్ లైన్ కు తరచుగా మరమ్మత్తులు చేయడం వలన మురుగునీరు స్వేచ్ఛగా ప్రవహించడానికి మరియు వాహనాల కదలికకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. DP స్టేషన్ కు మురుగునీరు స్వేచ్ఛగా ప్రవహించడానికి పాత 600 mm dia ఆర్.సి.సి పైప్ లైన్ స్థానములో కొత్త లైన్ వేయవలసి ఉన్నది. పైప్ లైన్ బ్లాక్‌లను మరమ్మతు చేయడానికి అనవసరమైన ఖర్చును నివారించడానికి పాత లైన్ స్థానంలో కొత్త లైను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి పైప్ లైన్ మార్చవలసిందిగా ఆదేశించడమైనది. వారి ఆదేశాల మేరకు D-Mart నుంచి దర్శిపేట వరకు పాడైపోయిన RCC పైప్ లైన్ స్థానంలో కొత్త 600mm Trunk లైను వేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు D-Mart నుంచి దర్శిపేట వరకు 150 మీటర్ల 600mm Dia UGD Trunk లైన్ వేయడానికి అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Div. No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 9 | Providing 600mm Dia DI UGD Trunk Line from Darsipeta junction to D-Mart in 9th division (Reach.I) | 90.50 |
| | | **Total** | **90.50** |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ.90,50,000/-లతో విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకుమరియు e-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో

టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4-100027/2026)

163/658- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (VMC) వాహన డిపో వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 260 వాహనాలను నిర్వహిస్తున్నది. వాహనాలు ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో పనిచేయుటకు మొత్తం 410 మంది డ్రైవర్లు మరియు 211 మంది క్లీనర్లు అవసరమైయున్నారు.

ఈ సందర్భంలో తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం వాహన డిపోలో 285 మంది డ్రైవర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు, తద్వారా 125 మంది డ్రైవర్ల కొరత ఉన్నది. అదనంగా తెలియజేయునది ఏమనగా, 16 సంఖ్యల యంత్రాలు / వాహనాల నియామకానికి సంబంధించి VMC, NSKDFCతో ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సందర్భంగా వాహనాల సజావుగా మరియు నిరంతరంగా పనిచేయుటకు టెండర్లు పిలువబడినవని, అలాగే టెండర్ గడువు ఫిబ్రవరి–2026 నెలలో ముగియనున్నదని తెలియజేయబడుచున్నది. ఈ సందర్భంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించవలసినదిగా సూచించబడినది. అందువల్ల, "కొత్తగా కొనుగోలు చేయబడిన యంత్రాలు / వాహనాల నిర్వహణ మరియు ఆపరేషన్ (12 నెలల కాలానికి డ్రైవర్లను నియమించడం ద్వారా)" అనే పనికి సంబంధించి, గతంలో ఆమోదించబడిన రేట్ i.e G.O.Ms.No. 36, Date: 01-03-2024 (రూ.24,500/- ఒక నెలకు ఒకరికి) ఆధారంగా రూ. 68,36,000/-కు అంచనా తయారు చేయబడినది.

| **క్రమ సంఖ్య** | **సిబ్బంది** | **12 నెలల కాలానికి** | **నిర్ణయించబడిన వేతనం రూ.** | **అంచనా మొత్తము రూ.** |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు (20) | 20 X 12 నెలలు | 24,500.00 ఒక నెలకు ఒకరికి | 58,80,000.00 |
| | | | | **58,80,000.00** |
| Add ఇ యస్ ఐ @ 3.25 % | | | | 1,91,100.00 |
| Add ప్రోవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 7,64,400.00 |
| మొత్తము | | | | 68,35,500.00 |
| లేక మొత్తము | | | | **68,36,000.00** |

కావున పైన పేర్కనబడిన 20 మంది డ్రైవర్లు యొక్క వేతనాలు కొరకు కాంట్రాక్టర్ ద్వారా వేతనాలను చెల్లించుటకు 12 నెలలకు అంచనాలను తయారు చేయగా అగు ఖర్చు రూ. 68,36,000/- మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
( Rc.V1-102295/2026)

164/659- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధి లోని పాత 48వ డివిజన్ లోని మదర్ థెరిస్సా వీధిలో సి.సి. రోడ్లు మరియు డ్రైన్లు ఏర్పాటు చేయుటకు గల పనిని (Rc.No.E6-106138/2017) శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్ గారు నిర్వర్తించారు. ఆ పనికి గాను మొత్తం రూ.1,80,078/- (రూపాయలు ఒక లక్ష ఎనభై వేల డెబ్బై ఎనిమిది మాత్రమే) విలువైన బిల్లు ఉంది. పై బిల్లుకు చెల్లింపు జరగనందున, కాంట్రాక్టర్ గారు గౌరవ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వద్ద WP.No.23600/2025, తేది: 04.09.2025 ద్వారా పిటిషన్ దాఖలు ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

కాంట్రాక్టరు గారు మూడు పనులకు గాను మొత్తం రూ.6,60,391/- చెల్లించవలసిందిగా రిట్ పిటిషన్ లో వినతి చేశారు. అందులో రెండు బిల్లులు ఇప్పటికే ప్రాసెస్ చేయబడ్డాయి. ప్రస్తుత బిల్లు రూ.1,80,078/- మాత్రం చెల్లించవలసి ఉంది.

గౌరవ హైకోర్టు వారు పై రిట్ పిటిషన్ పై 04.09.2025 తేదీన ఇచ్చిన ఆదేశాలలో, పై మొత్తాన్ని త్వరితగతిన, సాధ్యమైనంతలో 4 (నాలుగు) వారాలలోగా, రిట్ ఆర్డర్ కాపీ అందుకున్న తేదీ నుండి చెల్లించవలసిందిగా ఆదేశించారు. ఈ మొత్తం రూ.1,80,078/- (GST సహా) విలువైన పూర్తి చేసిన పనికి సంబంధించినది.

A. 48వ డివిజన్‌లోని మదర్ థెరిస్సా వీధిలో సి.సి. రోడ్లు మరియు డ్రైన్లు ఏర్పాటు చేయుటకు గల పని (SCSP నిధులలో) కోసం ఉన్న రూ.1,80,078/- (GST సహా) మొత్తాన్ని, SCSP నిధులు మూసివేయబడినందున, జనరల్ ఫండ్స్ (General Funds) నుండి చెల్లించవలసిందిగా ప్రతిపాదించబడింది.

B. చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, మున్సిపల్ కౌన్సిల్ నుండి ముందస్తు ఆమోదం (in anticipation) పొందవలసినది.

కావున సదరు పనిని Pre-Closure చేసి పేమెంట్ జనరల్ ఫండ్ ద్వారా చెల్లించుటకు కమిషనర్, VMC వారి ఆమోదం పిమ్మట కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| Sl. No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC Pavement and drain to Mother Theressa Street in 48th Division (SCSP Funds) Rc.No.E6-106138/2017) | 1.80 |

కావున పైన పేర్కొనబడిన బిల్లును కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుండి చెల్లించుటకు గాను కౌన్సిల్ వారి ముందస్తు అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-106138/17)

165/660- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (VMC) వాహన డిపో వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 260 వాహనాలను నిర్వహిస్తున్నది. వాహనాలు ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తి స్థాయిలో పనిచేయుటకు మొత్తం 410 మంది డ్రైవర్లు మరియు 211 మంది క్లీనర్లు అవసరమైయున్నారు.

ఈ సందర్భంలో తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం వాహన డిపోలో **169 మంది క్లీనర్లు** విధులు నిర్వహిస్తున్నారు మరియు **42 మంది క్లీనర్ల కొరత** ఉన్నది. అదనంగా తెలియజేయునది ఏమనగా, **16 సంఖ్యల యంత్రాలు / వాహనాల నియామకానికి** సంబంధించి విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (VMC), **NSKDFC**తో ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సందర్భంగా వాహనాల సజావుగా మరియు నిరంతరంగా పనిచేయుటకు టెండర్లు పిలువబడినవని, అలాగే టెండర్ గడువు ఫిబ్రవరి–2026 నెలలో ముగియనున్నదని తెలియజేయబడుచున్నది. ఈ సందర్భంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించవలసినదిగా సూచించబడినది. అందువల్ల, "కొత్తగా కొనుగోలు చేయబడిన యంత్రాలు / వాహనాల నిర్వహణ మరియు ఆపరేషన్ (12 నెలల కాలానికి **క్లీనర్లను** నియమించడం ద్వారా)" అనే పనికి సంబంధించి, గతంలో ఆమోదించబడిన రేట్ i.e G.O.Ms.No. 36, Date: 01-03-2024 (రూ.21,000/- ఒక నెలకు ఒకరికి) ఆధారంగా రూ. 58,59,000/-కు అంచనా తయారు చేయబడినది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 12 నెలల కాలానికి | నిర్ణయించబడిన వేతనం రూ, | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | **క్లీనర్లు** (20) | 20 X 12 నెలలు | 21,000.00 ఒక నెలకు ఒకరికి | 50,40,000.00 |
| | | | | **50,40,000.00** |
| Add ఇ యస్ ఐ @ 3.25 % | | | | 1,63,800.00 |
| Add ప్రోవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 6,55,200.00 |
| మొత్తము | | | | 58,59,000.00 |
| లేక మొత్తము | | | | **58,59,000.00** |

కావున పైన పేర్కొనబడిన 20 మంది **క్లీనర్లు** యొక్క వేతనాలు కొరకు కాంట్రాక్టర్ ద్వారా వేతనాలను చెల్లించుటకు 12 నెలలకు అంచనాలను తయారు చేయగా అగు ఖర్చు రూ.58,59,000/- మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(V1-102606/2026)

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 18వ డివిజన్ కార్పొరేటర్ & YSRCP ఫ్లోర్ లీడర్ గారైన శ్రీ వెంకట సత్యనారాయణ గారితో పాటుగా గౌరవ డిప్యూటీ మేయరు శ్రీమతి బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్లు శ్రీ తంగిరాల రామిరెడ్డి, శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, శ్రీ అడపా శేషగిరి గార్ల ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి ఉద్దంటి సునీత, 2) శ్రీమతి పుప్పాల నరస కుమారి, 3) శ్రీమతి షేక్ రహమతున్నీసా & 4) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:**

166/661- కృష్ణలంక, నేషనల్ హై వే నెం.65 నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలకు హేతువుగా మారింది. హై వే 4 ప్రాంతములలో ఈ ప్రమాదాలకు నిలయంగా మారిన సందర్భంలో ఈ నాలుగు చోట్ల Road Over Bridge (ROB) నిర్మించడం తప్ప వేరే గత్యంతరం లేదు. ఇందులో మొదటిది పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపాన ఉన్న ప్రాంతం (2) అమెరికన్ హాస్పటల్ సమీపములో ఉన్న ప్రాంతం (3) రాణీగారితోట నేతాజీ బ్రిడ్జి సమీపాన ఉన్న ప్రాంతం (4) రామలింగేశ్వర నగర్ స్క్యూ బ్రిడ్జి సమీపాన గల ప్రాంతం. ఈ నాలుగు ప్రాంతములలో కార్మికులు, విద్యార్థులు, మహిళలు వివిధ వృత్తులు చేసుకుంటూ జీవనం సాగించే కార్మికులు అందరికీ అనువుగా ప్రమాదాల బారిన పడకుండా నివారించే వీలు ఉంటుంది. కావున పైన పేర్కొన్న 4 ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రమాదాల నివారణకు 4 ROB లు యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 33వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి పుప్పాల నరస కుమారి, 2) శ్రీమతి షేక్ రహమతున్నీసా, 3) శ్రీమతి ఉద్దంటి సునీత& 4) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:**

167/662- సెక్రటరీ సెల్ నందు చాలా కాలము నుండి టైపిస్ట్ గా మినిమమ్ టైమ్ స్కేల్ పై పని చేయుచున్న యస్. రఘునాథ్ గారు 60 సంవత్సరముల వయో పరిమితి నిండి ది.31-01-2026వ తేదిన రిటైర్ అయినారు. కానీ, సదరు ఉద్యోగి యొక్క సేవలు సెక్రటరీ సెల్ నందు అత్యవసరమైనందున, వారిని మరియొక 2 సంవత్సరముల కాలముపాటు Contract / Outsourcing విధానములపై సెక్రటరీ సెల్ నందు కొనసాగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 1వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీమతి ఉద్దంటి సునీత గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి పుప్పాల నరసకుమారి, 2) శ్రీమతి షేక్ రహమతున్నీసా, 3) శ్రీమతి Md. రహనా నాహిద్ & 4) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:**

168/663- డివిజన్ పరిధిలోని గుణదల ప్రాంతములో కార్పొరేషన్ లేఔట్ ఎదురుగా సర్వే నెంబర్ 60/4 నందు గల 257 చదరపు గజముల స్థలము డాక్యుమెంట్ నెం.1943/2013 ప్రకారం (ప్లాట్ నెం:25) సాధం వెంకటేశ్వరరావు మరియు సాధం దుర్గ భవాని గారి పేరుతో నమోదు కాబడి ఉన్నది. కానీ 2006 మాస్టర్ ప్లాన్ ప్రకారం సదరు ప్రవేట్ స్థలము పొరపాటున ప్లే గ్రౌండ్ గా తప్పుగా కేటాయిస్తూ నమోదు అయినది. 2012లో విడుదలైన మరో జీ.వో GO.No Memo No.31738/H/2011-4 dt.13-07-2012 ప్రకారం TDR బాండ్ లేక CLU గా చేయవలసి ఉన్నందున, సదరు స్థలము యొక్క యజమాని, వారి పిల్లల ఉన్నత విద్య చదువుల నిమిత్తం బ్యాంకు లోను తీసుకొనుటకు బ్యాంకు వారిని సంప్రదించగా సదరు స్థలమునకు LRS అనుమతి లేకపోవడం వలన మరియు మాస్టర్ ప్లాన్ లో PG అని ఉండటం వలన లోన్ ఇచ్చుటకు నిరాకరించారు.

కావున పై స్థలము యజమానుల యొక్క ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారి స్థలమునకు సంబంధించి CLU (చేంజ్ ఆఫ్ ల్యాండింగ్ యూజింగ్) క్రింద TDR బాండ్ లేక CLU గా చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(కె) ననుసరించి 33వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి గారి ప్రతిపాదనపై స్థాయీ సంఘ సభ్యులైన 1) శ్రీమతి పుప్పాల నరస కుమారి, 2) శ్రీమతి షేక్ రహమతున్నీసా, 3) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి & 4) శ్రీమతి ఉద్దంటి సునీత గార్లచే ప్రవేశ పెట్టబడిన అంశము:</u>**

169/664- గుంటూరు విశ్వేశ్వర మారుతీ శర్మ అను వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ గా నగరపాలక సంస్థ నందు పని చేసి చనిపోవుట జరిగినది. మునిసిపల్ ఎంప్లాయిస్ గుణదల ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని నిర్ణయించడం అప్పటి కౌన్సిల్ తీర్మానం నెం.2/108, తేది.23-01-2020 ప్రకారం శ్రీ G.V.మారుతీ శర్మ, జూనియర్ అసిస్టెంట్, కోడ్ నెం.4503 వారికి గుణదల లోని విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగుల ఇళ్ళ స్థలాల లోని కాలనీ లో LP No.21/2009 లో 200 చ.మీ.ల ఖాళీ ప్లాట్లలో గల ప్లాటు నెం.151 కేటాయించడమైనది. కేటాయింపు జరిగిన అందరి ఉద్యోగులకు No Loss – No Profit క్రింద ఇవ్వటం జరిగినది. కానీ, సదరు వ్యక్తికి రూ.33,00,000/-లు కట్టమని చెప్పారు. కావున మిగిలిన ఉద్యోగులకు ఇచ్చిన విధముగా సదరు శ్రీ G.V.మారుతీ శర్మ (లేటు) గారికి కూడా ప్లాటును ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ i/c,<br>
విజయవాడ నగరపాలక సంస్థ.

**తేది: 21-02-2026 శనివారం ఉదయం గం.10-30 ని.లకు**
**జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు**
**తీర్మానములు**

**సభ్యుల హాజరు**

| | | | |
|---|---|---|---|
| 1) | శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,<br>మేయరు మరియు సభాధ్యక్షులు. | 31) | శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల |
| 2) | శ్రీమతి బెల్లం దుర్గ,<br>డిప్యూటీ మేయరు. | 32) | శ్రీమతి షేక్ రెహమతున్నీసా |
| 3) | శ్రీమతి అవుతు శ్రీశైలజ,<br>డిప్యూటీ మేయరు. | 33) | శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి |
| 4) | శ్రీమతి ఉద్దంటి సునీత | 34) | శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్ |
| 5) | శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి | 35) | శ్రీమతి పడిగపాటి చైతన్య రెడ్డి |
| 6) | కుమారి భీమిశెట్టి ప్రవల్లిక | 36) | శ్రీమతి మైలవరపు రత్నకుమారి |
| 7) | శ్రీ కలపాల అంబేద్కర్ | 37) | శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య |
| 8) | శ్రీ వియ్యపు అమర్ నాథ్ | 38) | శ్రీమతి గోదావరి గంగ |
| 9) | శ్రీమతి మెరకనపల్లి మాధురి | 39) | అత్తలూరి ఆదిలక్ష్మి |
| 10) | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి | 40) | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 11) | శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ | 41) | శ్రీ బోయి సత్యబాబు |
| 12) | శ్రీమతి దేవినేని అపర్ణ | 42) | శ్రీ మరుపిళ్ళ రాజేష్ |
| 13) | శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్ | 43) | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు |
| 14) | శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్ | 44) | శ్రీ మహాదేవు అప్పాజీ రావు |
| 15) | శ్రీ చింతల సాంబశివ రావు | 45) | శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు |
| 16) | శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక | 46) | శ్రీ యలకల చలపతి రావు |
| 17) | శ్రీ తంగిరాల రామిరెడ్డి | 47) | శ్రీమతి ఇసరపు దేవి |
| 18) | శ్రీ వెంకట సత్యనారాయణ | 48) | శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా |
| 19) | శ్రీమతి పుప్పాల నరస కుమారి | 49) | శ్రీమతి కంచి దుర్గ |
| 20) | శ్రీ తాటిపర్తి కొండారెడ్డి | 50) | శ్రీమతి ఉమ్మడి రమాదేవి |
| 21) | శ్రీ నెలిబండ్ల బాలస్వామి | 51) | శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి |
| 22) | శ్రీమతి కుక్కల అనిత | 52) | శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ |
| 23) | శ్రీమతి బంకా శకుంతలా దేవి | 53) | శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ |
| 24) | శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి | | **కో-ఆప్టెడ్ మెంబర్లు:** |
| 25) | శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి | 1) | శ్రీ నందెపు జగదీష్ |
| 26) | శ్రీ కొంగితల లక్ష్మీపతి | 2) | శ్రీ సయ్యద్ అలీమ్ |
| 27) | శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి | 3) | శ్రీమతి జి.సుభాషిణి |
| 28) | శ్రీమతి పెనుమత్స శిరీష | | |
| 29) | శ్రీ చన్నగిరి రామమోహన రావు | | |
| 30) | శ్రీ వల్లూరి నాగ దుర్గ సాయి సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి) | | |

**సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.**

**<u>సంతాప తీర్మానము:</u>**

మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ ఐలాపురం వెంకయ్య గారు ది.15-02-2026 తేదీన మరణించినారు. ప్రజాసేవ, బీసీ సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం చిరస్మరణీయమని, 2014-2019 పదవి కాలంలో విజయవాడ నగరపాలక సంస్థకు ఎక్స్-అఫీషియో మెంబరుగా సేవలను అందించి, నగర అభివృద్ధికి విశేష కృషి చేసినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కౌన్సిల్ సమావేశం ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నాము.

**<u>తీర్మానములు :</u>**

| వరుస నెంబరు / తీర్మానము నెంబరు | తీ ర్మా న ము |
|---|---|
| 1 / 496 | ధృవీకరించడమైనది. |
| 2 / 497 | ప్రశ్నలు – జవాబులు. |
| 3 / 498 | ఆమోదించడమైనది. |
| 4 / 499 | ఆమోదించడమైనది. |
| 5 / 500 | విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సదరు పనులను ప్రభుత్వ నిధులతో చేపట్టుటకు గవర్నమెంటు వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 6 / 501 | ఆమోదించడమైనది. |
| 7 / 502 | ఉద్యోగులకు ఇళ్ళ స్థలములను కేటాయించుటకు కౌన్సిల్ తీర్మానం ప్రకారం రైతుల వద్ద నుండి స్థలం కొనుగోలు చేసి ఉద్యోగుల నుండి ఛార్జీలు వసూలు చేసి లే అవుట్ ను చేసి 711 ప్లాట్లుగా విభజించి కౌన్సిల్ తీర్మానం ప్రకారం లాభనష్టాలకు సంబంధం లేకుండా రేట్లు నిర్ణయించి “641” మంది ఉద్యోగస్తులకు పలు దఫాలుగా రిజిస్ట్రేషన్ చేయటం జరిగినది.<br>మిగిలిన 70 ప్లాట్లలో 37 ప్లాట్లను మౌళిక సదుపాయాలకు, మిగిలిన 33 ప్లాట్లను సీనియారిటీ ప్రకారము ఉద్యోగులకు కేటాయించవలసినదిగా కౌన్సిల్ నందు తీర్మానము చేసి యున్నాము. సదరు అంశమును పరిగణన లోకి తీసుకుని, వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8 / 503 | ఆమోదించడమైనది. |
| 9 / 504 | ఆమోదించడమైనది. |
| 10 / 505 | ఆమోదించడమైనది. |
| 11 / 506 | అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాల పనులు త్వరగా పూర్తి చేయుటకు గవర్నమెంటు వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 12 / 507 | ఆమోదించడమైనది. |
| 13 / 508 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 14 / 509 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వమునకు రిఫర్ చేయడమైనది. |
| 15 / 510, 25 / 520, 26 / 521, 39 / 534 & 94 / 589 | ఆమోదించడమైనది. |
| 16 / 511 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 17 / 512 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 18 / 513 | ICDS డిపార్టుమెంటు వారికి రిఫర్ చేయడమైనది. |
| 19 / 514 | ఆమోదించడమైనది. |
| 20 / 515 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 21 / 516 & 28 / 523 | ఆమోదించడమైనది. |
| 22 / 517 | ఆమోదించడమైనది. |
| 23 / 518 | ఆమోదించడమైనది. |
| 24 / 519 | ఆమోదించడమైనది. |
| 25 / 520 | ఆమోదించడమైనది. |
| 26 / 521 | ఆమోదించడమైనది. |
| 27 / 522 | రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన మెమో ఆమోదయోగ్యంగా లేనందున సదరు మెమోను తిరస్కరించుటకు ఆమోదించడమైనది. |
| 29 / 524 | ఆమోదించడమైనది. |
| 30 / 525 | నగరములోని కౌన్సిల్ నందు ఆమోదించబడిన వీధి పేర్ల బోర్డులను ప్రతి డివిజన్ లో ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31 / 526 | ఆమోదించడమైనది. |
| 32 / 527 | ఆమోదించడమైనది. |
| 33 / 528 | ఆమోదించడమైనది. |
| 34 / 529 | తిరస్కరించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది విధముగా "డిసెంట్ నోట్" ను సమర్పించి యున్నారు:<br>డివిజన్ పరిధిలోని రోటరీ నగర్ నందు నిర్మించిన కమ్యూనిటీ హాల్ నకు కీ.శే.మైలవరపు కనకరత్నం ఆదినారాయణ పేరును పెట్టవలసినదిగా స్థానికులు కోరియున్నారు.<br>స్థానికంగా 60 సం.లుగా మైలవరపు కనకరత్నం ఆదినారాయణ గార్లు ప్రజలందరికీ పరిచయస్తులు. ఈ విషయం (subject) ట్రాఫిక్ & స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీలో పెట్టడం జరిగింది. అది Mis lead చేసి సబ్-కమిటీకి రాకుండా చేశారు. ఈ విషయం తరువాత మెయిన్ ఎజెండా లో 34/529 అంశముగా ఎజెండా లో పొందుపరిచారు.<br>ప్రతిపాదనని వివాదం చేయుటకు ఫ్లోర్ లీడర్ గారు 148/643 నందు శ్రీ బట్టిపాటి శివ – సంధ్యారాణి అని ప్రతిపాదించారు. ఆ సూచించిన వ్యక్తి స్థానికులు కాదు, వారికీ సంబంధించి ఆస్తులు లేవు మరియు వారి భార్య గారు వేరే ప్రాంతము నందు నివసిస్తున్నారు. సదరు పరిస్థితులు అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకోనవలయును.<br>**పై డిసెంట్ నోటును రికార్డు చేయడమైనది.** |
| 35 / 530 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 36 / 531 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 37 / 532 | బస్ స్టాప్ తొలగింపు నిర్ణయం ఆమోదించడమైనది. |
| 38 / 533 | ఆమోదించడమైనది. |
| 39 / 534 | ఆమోదించడమైనది. |
| 40 / 535, 41 / 536 & 134 / 629 | Soft land స్కేపింగ్ కు సంబంధించి పూర్తి అధికారాలు, గ్రీనరీ, ఎస్టిమేషన్స్ (Tender Key), టెండర్ ప్రాసెసింగ్, O&M., A.M.C., గ్రీనరీ పనుల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపులు మరియు గ్రీనరీ వర్క్స్ కు వాటర్ టాంకర్ అద్దెలు మొదలుగునవి పూర్తిగా D.D.H గారి ఆధ్వర్యములో జరగాలి. ఈ విధానము GVMC, ADCL Corporation లలో కూడా అమలు జరుగుచున్నది. గ్రీనరీకి సంబంధించి అన్ని పనుల పర్యవేక్షణ D.D.H ద్వారా అమలు జరిగేలా తీర్మానించడమైనది. |
| 42 / 537 | రూ.75.00 లక్షలతో MP గారి నిధులతో శాంక్షన్ అయి ఉన్నదని తెలియజేయడమైనది. |
| 43 / 538 | ఆమోదించడమైనది. |
| 44 / 539 | ఆమోదించడమైనది. |
| 45 / 540 | ఆమోదించడమైనది. |
| 46 / 541 | ఆమోదించడమైనది. |
| 47 / 542 | విగ్రహముల ఏర్పాటుకు అనుమతి లేదని ఇచ్చిన గౌరవ సుప్రీమ్ కోర్ట్ వారి ఉత్తర్వుల ననుసరించి ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 48 / 543 | విగ్రహముల ఏర్పాటుకు అనుమతి లేదని ఇచ్చిన గౌరవ సుప్రీమ్ కోర్ట్ వారి ఉత్తర్వుల ననుసరించి ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 49 / 544 | విగ్రహముల ఏర్పాటుకు అనుమతి లేదని ఇచ్చిన గౌరవ సుప్రీమ్ కోర్ట్ వారి ఉత్తర్వుల ననుసరించి ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది. |
| 50 / 545 | ఆమోదించడమైనది. |
| 51 / 546 | ఆమోదించడమైనది. |
| 52 / 547 | ఆమోదించడమైనది. |
| 53 / 548 | ఆమోదించడమైనది. |
| 54 / 549 | ఆమోదించడమైనది. |
| 55 / 550 | ఆమోదించడమైనది. |
| 56 / 551 | ఆమోదించడమైనది. |
| 57 / 552 | ఆమోదించడమైనది. |
| 58 / 553 | ఆమోదించడమైనది. |
| 59 / 554 | ఆమోదించడమైనది. |
| 60 / 555 | ఆమోదించడమైనది. |
| 61 / 556 | ఆమోదించడమైనది. |
| 62 / 557 | ఆమోదించడమైనది. |
| 63 / 558 | ఆమోదించడమైనది. |
| 64 / 559 | ఆమోదించడమైనది. |
| 65 / 560 | ఆమోదించడమైనది. |
| 66 / 561 | ఆమోదించడమైనది. |
| 67 / 562 | ఆమోదించడమైనది. |
| 68 / 563 | ఆమోదించడమైనది. |
| 69 / 564 | "పాతూరి ఐజాక్ వీధి" గా కౌన్సిల్ తీర్మానం నెం.4, తేది.16-04-2010 నందు ఆమోదించినందున సదరు ప్రతిపాదనను తిరస్కరించడమైనది. |
| 70 / 565 | ఆమోదించడమైనది. |
| 71 / 566 | ఆమోదించడమైనది. |
| 72 / 567 | ఆమోదించడమైనది. |
| 73 / 568 | ఆమోదించడమైనది. |
| 74 / 569 | ఆమోదించడమైనది. |
| 75 / 570 | ఆమోదించడమైనది. |
| 76 / 571 | ఆమోదించడమైనది. |
| 77 / 572 | ఆమోదించడమైనది. |
| 78 / 573 | ఆమోదించడమైనది. |
| 79 / 574 | ఆమోదించడమైనది. |
| 80 / 575 | ఆమోదించడమైనది. |
| 81 / 576 | ఆమోదించడమైనది. |
| 82 / 577 | ఆమోదించడమైనది. |
| 83 / 578 | ఆమోదించడమైనది. |
| 84 / 579 | ఆమోదించడమైనది. |
| 85 / 580 | ఆమోదించడమైనది. |
| 86 / 581 | ఆమోదించడమైనది. |
| 87 / 582 | ఆమోదించడమైనది. |
| 88 / 583 | "దోనేపూడి వారి వీధి" గా కౌన్సిల్ తీర్మానం నెం.4, తేది.16-04-2010 నందు ఆమోదించినందున సదరు ప్రతిపాదనను తిరస్కరించడమైనది. |
| 89 / 584 | ఆమోదించడమైనది. |
| 90 / 585 | ఆమోదించడమైనది. |
| 91 / 586 | ఆమోదించడమైనది. |
| 92 / 587 | ఆమోదించడమైనది. |
| 93 / 588 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 94 / 589 | ఆమోదించడమైనది. |
| 95 / 590 | ఆమోదించడమైనది. |
| 96 / 591 | ఆమోదించడమైనది. |
| 97 / 592 | ఆమోదించడమైనది. |
| 98 / 593 | ఆమోదించడమైనది. |
| 99 / 594 | ఆమోదించడమైనది. |
| 100 / 595 | ఆమోదించడమైనది. |
| 101 / 596 | ఆమోదించడమైనది. |
| 102 / 597 | ఆమోదించడమైనది. |
| 103 / 598 | ఆమోదించడమైనది. |
| 104 / 599 | ఆమోదించడమైనది. |
| 105 / 600 | ఆమోదించడమైనది. |
| 106 / 601 | ఆమోదించడమైనది. |
| 107 / 602 | ఆమోదించడమైనది. |
| 108 / 603 | ఆమోదించడమైనది. |
| 109 / 604 | ఆమోదించడమైనది. |
| 110 / 605 | ఆమోదించడమైనది. |
| 111 / 606 | ఆమోదించడమైనది. |
| 112 / 607 | ఆమోదించడమైనది. |
| 113 / 608 | ఆమోదించడమైనది. |
| 114 / 609 | ఆమోదించడమైనది. |
| 115 / 610 | ఆమోదించడమైనది. |
| 116 / 611 | ఆమోదించడమైనది. |
| 117 / 612 | ఆమోదించడమైనది. |
| 118 / 613 | ఆమోదించడమైనది. |
| 119 / 614 | ఆమోదించడమైనది. |
| 120 / 615 | ఆమోదించడమైనది. |
| 121 / 616 | ఆమోదించడమైనది. |
| 122 / 617 | ఆమోదించడమైనది. |
| 123 / 618 | ఆమోదించడమైనది. |
| 124 / 619 | ఆమోదించడమైనది. |
| 125 / 620 | ఆమోదించడమైనది. |
| 126 / 621 | ఆమోదించడమైనది. |
| 127 / 622 | ఆమోదించడమైనది. |
| 128 / 623 | ఆమోదించడమైనది. |
| 129 / 624 | ఆమోదించడమైనది. |
| 130 / 625 | ఆమోదించడమైనది. |
| 131 / 626 | ఆమోదించడమైనది. |
| 132 / 627 | ఆమోదించడమైనది. |
| 133 / 628 | ఆమోదించడమైనది. |
| 135 / 630 | టెండరు పూర్తి అయినది కావున ఈ అంశముపై తీర్మానము చేయవలసిన అవసరము లేదు. |
| 136 / 631 | మంజూరు కాబడినది కావున ఈ అంశముపై తీర్మానము చేయవలసిన అవసరము లేదు. |
| 137 / 632 | ఆమోదించడమైనది. |
| 138 / 633 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 139 / 634 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 140 / 635 | ఆమోదించడమైనది. |
| 141 / 636 | మంజూరు కాబడినది కావున ఈ అంశముపై తీర్మానము చేయవలసిన అవసరము లేదు. |

| | |
|---|---|
| 142 / 637 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 143 / 638 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 144 / 639 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 145 / 640 | ఆమోదించడమైనది. |
| 146 / 641 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 147 / 642 | ఆమోదించడమైనది. |
| 148 / 643 | ఆమోదించడమైనది. |
| 149 / 644 | ఆమోదించడమైనది. |
| 150 / 645 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 151 / 646 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 152 / 647 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 153 / 648 | ఆమోదించడమైనది. |
| 154 / 649 | ఆమోదించడమైనది. |
| 155 / 650 | G.O.Rt.No.37 MA&UD (D) Dept., dt.10-02-2026 ను రికార్డు చేయడమైనది. |
| 156 / 651 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వానికి రిఫర్ చేయడమైనది. |
| 157 / 652 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 158 / 653 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 159 / 654 | ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 160 / 655 | ఆమోదించడమైనది. |
| 161 / 656 | ఆమోదించడమైనది. |
| 162 / 657 | ఆమోదించడమైనది. |
| 163 / 658 | ఆమోదించడమైనది. |
| 164 / 659 | ఆమోదించడమైనది. |
| 165 / 660 | ఆమోదించడమైనది. |
| 166 / 661 | ఆమోదిస్తూ, యుద్ధప్రాతిపదికన తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 167 / 662 | ఆమోదిస్తూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 168 / 663 | ఆమోదించడమైనది. |
| 169 / 664 | ఆమోదిస్తూ, ఆఫీస్ వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |

గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.3.45 ని.లకు సమావేశము ముగిసినది.

(సం.) రాయన భాగ్యలక్ష్మి,
మేయర్ మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.